VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: గురువారం; ఏప్రిల్ 15; 1954 ★ సంచిక 11

జెనీవా సమావేశంపై రహస్య మంతనాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 14

ఈనెల 26 వ తేదీని ప్రారంభంకానున్న జెనీవా సమావేశంలో కొరియా-సమస్యపై అనలంబించవలసిన వైఖరిని నిర్ణయించడం కోసం కొరియా యుద్ధంలో పాల్గొన్న దేశాల ప్రతినిధులు నే డిక్కడ సమావేశం ప్రారంభించారు.

హైడ్రోజన్ బాంబుపై నెహ్రూ-చర్చిల్ ఉత్తర ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

హైడ్రోజన్ బాంబునుగురించి పదిహేను రోజులక్రితం బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నెహ్రూకు ఒక అంతరంగిక లేఖ పంపారని నేడిక్కడ తెలియవచ్చింది. ఆ లేఖ అందినవెంటనే నెహ్రూ దానికి జవాబుకూడా పంపారట.

తిరుపతివిశ్వవిద్యాలయబిల్లుముసాయిదాకుప్రభుత్వామోదం

ప్రాచ్యభాషలు, కళాసంస్కృతులకు, సంగీతానికి ప్రాధాన్యత

గ్రామీణప్రాంతాలకు సెనేట్‌లో ప్రాతినిధ్యం ఇవ్వాలని నిర్ణయం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఏప్రిల్ 14

వచ్చే శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్న తిరుపతి వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు బిల్లు ముసాయిదాను మంత్రివర్గం నిన్నరాత్రి చర్చించి ఆమోదించింది.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అధికారపరిధి, సెనేట్, సిండికేట్, అకడమిక్ కౌన్సిల్, విద్యాకోర్సులు, మున్నగు అంశాలు బిల్లులో పున్నట్లు తెలుస్తున్నది. యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్, ఛాన్సలర్, వుంటారు. సెనేట్‌లో గ్రామీణ ప్రాంతాలలో ప్రాతినిధ్యం వుంటుంది. నెల్లూరు రాయలసీమ జిల్లాలలో గ్రామీణ పంచాయితీల ఎలక్టరల్ కాలేజీనుంచి సెనేట్‌కు ఒక ప్రతినిధి ఎన్నుకోబడతారు. మున్సిపల్ కౌన్సిలు తరపున కూడా ప్రతినిధులు వుంటారు. అకడమిక్ కౌన్సిల్‌లో ఎక్కువగా విద్యావేత్తలకు స్థానంవుంటుంది.

తిరుపతి విశ్వవిద్యాలయం స్థాపన దృష్ట్యా తిరుపతిలో కాలేజీని ఫస్టుగ్రేడ్ కాలేజీగా మార్చడానికి నిర్ణయించబడింది. ప్రాచ్య భాషలకు, కళ, సంస్కృతులకు, సంగీతానికి యూనివర్సిటీలో ప్రాధాన్యత వుంటుంది.

సెనేట్, సిండికేట్, అకడమిక్ కౌన్సిల్స్ కాలపరిమితి 5 ఏళ్ళ వరకూ వుంటుంది. ఇప్పుడు ఆంధ్రయూనివర్సిటీ సెనేట్ వగైరాల కాలపరిమితి మూడేళ్లు మాత్రమే. కొత్తగా యూనివర్సిటీ స్థాపిస్తున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందట.

తిరుపతి దేవస్థానం బోర్డు యూనివర్సిటీ స్థాపనను ఆమోదిస్తూ తన అభిప్రాయాలు క్రింది కాలేజీలను ప్రభుత్వపరం చేస్తూ త్వరలో తీర్మానం చేస్తుందని తెలుస్తున్నది.

నాన్నమని మంత్రి సంజీవయ్యగారు చెప్పారు. వాటిని స్థాపించేటప్పుడు పంచాలా, లేక సహకార సంఘాలకు అందజేయాలా అనే విషయమై పరిశీలన జరిపి, సెలాఖరులోగా నివేదిక సమర్పిస్తానన్నారు. (వి. వి.)

ఆంధ్ర అసెంబ్లీ కార్యక్రమం

కర్నూలు, ఏప్రిల్ 14

ఆంధ్రశాసనసభ మే 10 వ తేదీన వాల్తేరులో సమావేశమైనపుడు ప్రధానంగా తిరుపతి విశ్వవిద్యాలయబిల్లు చర్చకు వస్తుందని తెలుస్తున్నది. దాని తర్వాత మే 20 లోగా స్పీకర్ పై విశ్వాసరాహిత్య తీర్మానం చర్చకు రావచ్చు.

ఆంధ్ర శాసనసభ పెక్రటేరియట్ మే 1 నుంచి వాల్తేరులో పనిచేస్తుంది.

అమెరికా రాయబారిపై అభిశంసన తీర్మానం

పాక్ పార్లమెంటులో త్రోసివేత

కరాచీ, ఏప్రిల్ 12

తూర్పు బెంగాల్ ఎన్నికలపై అమెరికారాయబారి హిల్డ్రెత్ చేసిన ప్రకటనను ఖండించుతూ నేడు పాక్ రాజ్యాంగ నిర్ణయసభలో ఇఫ్తికారుద్దీన్ తెచ్చిన వాయిదాతీర్మానానికి అనుమతి లభించలేదు.

తూర్పుబెంగాల్ ఎన్నికల ఫలితాలపట్ల కేంద్రప్రభుత్వంలో మార్పు రానవసరంలేదని అమెరికా రాయబారి ఏప్రిల్ 1 న పెషావర్‌లో ఒక ప్రకటన చేశాడు. పాకిస్తాన్ వ్యవహారాలలో ఇలా జోక్యం కల్గించుకుంటున్న అమెరికా రాయబారిపై చర్యతీసుకోడంలోను, బహిరంగంగా అసమ్మతి ప్రకటించడంలోను ప్రభుత్వం విఫలమైందని ఇఫ్తికారుద్దీన్ అన్నాడు.

ప్రభుత్వ పక్ష సభ్యులు ఈతీర్మానాన్ని ఇవతల చర్చించ వీలు లేదనీ, ఏదైనా అసమ్మతి చూపవలసి వుంటే ప్రభుత్వమే ఆపని చేయాలనీ అన్నారు. దీనిపై అధ్యక్షుడు ఇఫ్తికారుద్దీన్ తీర్మానాన్ని త్రోసిపుచ్చాడు.

అంతటితో సభలో ఇరు పక్షాలు ఒకరిపై ఒకరు కేకలు వేసుకొన్నారు.

బ్రిటిష్ గయానా ప్రజలపై బాష్పవాయు ప్రయోగం

★

జగన్ అరెస్టుకు నిరసన తెల్పిన వారిపై

జార్జిటౌన్, ఏప్రిల్ 14

బ్రిటిష్‌గయానా ప్రజానాయకుడు జగన్‌ను శిక్షించి నందుకు అసమ్మతిగా చేసిన ప్రజా ప్రదర్శనలపై పోలీసులు అయిదుసార్లు బాష్పవాయు ప్రయోగం చేశారు. ప్రజలు ఏడుసార్లు ప్రదర్శనలు జరిపారు.

జగన్ జన్మస్థలమైన మూరాంట్ లోని చెరుకుతోటలలో ఈప్రదర్శనలు జరిగాయి. పోలీసులు 65 మందిని అరెస్టు చేశారు. మూరాంట్ పరిసరంలోని మరో చెరకుతోటలో కూడా ప్రదర్శనాలు జరిగాయి.

పీపుల్సు ప్రోగ్రెసివ్ పార్టీ నాయకులు ఏడుగురిపైన, జగన్‌పైన మరొక కేసులో 20 పౌనుల జరిమానా విధించారు. ఏప్రిల్ 5 న చట్టవిరుద్ధంగా ఊరేగింపు జరిపారని నేరారోపణ. ఈ జరిమానా చెల్లించక పోతే రెండు నెలల శిక్ష అనుభవించాలి.

నిషేధించబడిన యువజన సంఘానికి అధ్యక్షుడుగా వున్న రోరీ వెస్ట్‌హాస్, బ్రిటిష్ గయానా శాంతి సమితి అధ్యక్షుడు మార్టిన్ కార్టర్, శిక్షించబడిన వారిలో వున్నారు.

శిక్షతులతరపున వాదించిన బర్నామ్ వీరు జరిమానా చెల్లించరని తెలియజేశాడు.

జగన్ ప్రభృతులకు విధించిన ఆరు నెలల శిక్షపై అపీలు చేయడానికి బర్నామ్ నిశ్చయించాడు.

పోలీసు ఆజ్ఞల ఉల్లంఘన

పీపుల్సు ప్రోగ్రెసివ్ పార్టీ అధ్యక్షుడు బర్నామ్, గయానా గవర్నర్ డేవిడ్ చేసిన ఉత్తరును ఉల్లంఘించాడు. వారానికి రెండుసార్లు పోలీసు కార్యాలయంలో హాజరు కావాలని ఈ ఉత్తరువు. అయితే బర్నామ్‌ను అరెస్టు చేయవలసిందిగా గవర్నర్ నుండి తప్పకింకా ఉత్తరువు రాలేదని పోలీసులు చెప్పారు.

గెరిల్లాలచే కంబోడియాలో రైలు విధ్వంసం

60 మంది మరణం

పారిస్, ఏప్రిల్ 13

పశ్చిమ కంబోడియాలోని బట్టంబాంగ్ నుండి కంబోడియా ముఖ్య పట్టణం ప్నాంపెన్‌కువస్తున్న ఒకరైలు బండి మందు పాతరకు గురై ధ్వంసమైంది. 60 మంది చనిపోయి వుంటారని ఫ్రెంచివార్తాసంస్థ తెలియజేస్తూంది.

వియత్‌మిన్ సేనల చేతిలో ఫ్రెంచివారి నష్టాలు

వియత్‌మిన్ రేడియో ప్రకటన

హాంకాంగ్, ఏప్రిల్ 13

మాగ్‌షాన్ నదికి తూర్పున అయిదు స్థావరాలను పట్టుకోడానికి ఫ్రెంచివారు చేసిన ప్రయత్నాలను వియత్‌మిన్ సేనలు త్రిప్పికొట్టాయని వియత్‌మిన్ రేడియో నేడు ప్రకటించింది. ఇటీవల అమెరికా పంపిన బి- 24 విమానాలలో ఒకదానిని వియత్‌మిన్ సేనలు కూల్చివేశాయి కూడా. మూడు ఫ్రెంచికంపెనీలను అవి మట్టుపెట్టాయి. అమెరికా తయారు చేసిన 18 టన్నుల టాంకులను మూడిటిని నాశనం చేశాయి. రెండు పెద్ద ఫిరంగులను పనికిరాకుండా చేశాయి. మందుసామగ్రి, పెట్రోల్ గిడ్డంగులను మంటపాలు చేశాయి. ఇవన్నీ ఏప్రిల్ 8-12 తేదీల మధ్య జరిగాయి.

ఐ. రా. స. కు కాంబోడియా పిర్యాదు

పారిస్, ఏప్రిల్ 13

వియత్‌మిన్ సేనలు తమపై దాడి జేశాయని ఐ. రా. స. కు ఫిర్యాదు చేయవలసిందనీ అమెరికాలోని తమ రాయబారికి కాంబోడియా తెలియజేసింది. ఐ. రా. స. కార్యదర్శికి ఈ ఫిర్యాదును కాంబోడియా రాయబారి అందజేస్తాడు. కాంబోడియా ఇండోచైనాలో ఒక భాగం.

అటంబాంబు కనిపెట్టిన శాస్త్రజ్ఞుని బర్తరఫ్

అమెరికా అధ్యక్షుని ఉత్తరువు

న్యూయార్కు, ఏప్రిల్ 13

అమెరికాలో అటంబాంబు తయారుచేసిన డాక్టర్ రాబర్టు వోపెన్ హీమర్‌ను అతని ఉద్యోగాలన్నిటినుండి అమెరికా ప్రభుత్వం తొలగించిందని "న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్" నేడు ప్రకటించింది. అమెరికా దేశ రక్షణదృష్ట్యా ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నదట.

అణుశక్తి కమిషన్‌లో సలహాదారు డైన డాక్టర్ వోపెన్ హీమర్ పై విచారణ కూడా అప్పుడే అణుశక్తి కమిషన్ ప్రారంభించిందని తెలుస్తూంది. ఈ కమిషన్‌లో ముగ్గురు సభ్యులున్నారు.

సుప్రసిద్ధశాస్త్రజ్ఞుడువిన్ స్టీన్ సిద్ధాంతాలను ఆచరణలోపెట్టి అటంబాంబు తయారుచేసే విధానాన్ని దూర్వెట్టుకు డాక్టర్ ఓపెన్ హీమర్ తెలియజేశాడు. దీని ఫలితంగానే హిరోషిమా, నాగసాకీలలో అటంబాంబులను అమెరికా గతయుద్ధంలో ప్రయోగించింది.

ప్రపంచ గణిత శాస్త్రజ్ఞులలోను, సైన్సులోను వోపెన్ హీమర్ ఒక ప్రముఖుడు. ఐన్‌స్టీన్‌తో పాటు ఈయన విశ్వవిద్యాలయ అధ్యాపకుడు. అమెరికా అధ్యక్షునికి శాస్త్రీయ విషయాలలో సలహాదారులలో ఒకడు.

మున్ముందు విచారణ జరిగేవరకూ, వోపెన్‌హీమర్‌కు ఇకముందు అణుపరిశోధనాగారంలో స్థానం వుండరాదని అతనికి ఎట్టి భోగట్టా అందజేయరాదని ఐసెన్‌హోవర్ నేడు ఆజ్ఞాపించాడు. అణుశాస్త్ర కమిషన్ ఈ యనను తొలగించిన విషయాన్ని ధృవపరచుతూ ఒక ప్రకటన చేసింది. అయితే ఈ తొలగింపు తాత్కాలికమా, శాశ్వతమా అన్నదానిని విచారణ అనంతరంగాని తెలియజేయలేమని కమిషన్ ప్రకటించింది.

నిస్టుల కార్యకలాపాలను గురించి దేశవ్యాప్తంగా దర్యాప్తు జరుపనిశ్చయించామ"ని మెంజీస్ తనప్రకటనలో పేర్కొన్నాడు.

ఇజ్రాయిల్ జోర్డాన్ ఘర్షణలు

భద్రతాసమితిలో చర్చ

న్యూయార్కు, ఏప్రిల్ 12

ఇజ్రాయిల్, జోర్డాన్‌ల మధ్య జరిగిన సరిహద్దు ఘర్షణల విషయమై భద్రతాసమితిలో నేడు వాదోపవాదాలు జరిగాయి. సమితి చర్చించవలసిన విధానంపై చాలసేపు చర్చ జరిగింది. మూడుగంటలు చర్చ జరిగినా ఒక నిర్ణయానికి రాలేదు.

చర్చనీయాంశాలను గురించి మొదట చర్చించాలా లేక ఏ విషయం మొదట, ఏ విషయంతర్వాత అన్నది చర్చించాలా అని మీమాంస జరిగింది.

సోవియట్ ప్రతినిధి ఆండ్రీ విషిన్స్కీ అధ్యక్షత వహించాడు. మొదట చర్చనీయాంశాలను నిర్ణయించాలని ఆయన అన్నాడు.

ఫ్రెంచి ప్రతినిధి మాట్లాడుతూ, చర్చనీయాంశాలను ఏవిషయం మొదట చర్చించాలనే తరువాతక్రమమూ విడదీయరాని విషయాలన్నాడు.

మార్చి 28 న ఇజ్రాయిల్ సేనలు జోర్డాన్‌గ్రామంపై దాడిచేసి 9 మందిని చంపారని జోర్డాన్ తరపున లెబనాన్ ఫిర్యాదు చేసింది.

ఇజ్రాయిల్ తన ఫిర్యాదులో కాల్పుల అంశాలను పేర్కొన్నది. అందులో ఇజ్రాయిల్ బస్ పైజోర్డాన్ పైనికులు దాడిచేసి 11 మందిని చంపారన్నది ఒకటి.

నామినేటెడ్ సభ్యులతో నేపాల్ అసెంబ్లీ

నేపాల్‌రాజు నిర్ణయం

ఖాట్మండూ, ఏప్రిల్ 13

ఆదివారాల్లో ఒక "సలహా శాసనసభ"ను ఏర్పాటు చేయడానికి నేపాల్ రాజు త్రిభువన నిర్ణయించాడు. ఈవిషయాన్ని నూతన సంవత్సర సందేశంలో నేపాల్ రాజు తెలియజేశాడు.

ఇపుడు మంత్రులుగావున్న వీరు గురుకూడా శాసన సభ్యులుగా వుంటారు. మొత్తం 112 మంది శాసన సభ్యులన్నమాట. వీరందరినీ రాజే నామినేట్ చేస్తాడు. వివిధ పార్టీల, జిల్లా ఉద్యోగుల సూచనల ననుసరించి వివిధ సభ్యుల నియామకం జరుగుతుంది.

ప్రతిపక్షంగావున్న నేపాలీ కాంగ్రెసుకు 11 స్థానాలు, అధికారంలోవున్న పార్టీల కన్నింటికీ కలిపి 64 స్థానాలు పంచబడినాయి.

ప్రభుత్వ నిర్వాణ ఉద్యోగులను పార్టీ రాజకీయాలకు దూరంగా వుంచుతామని మాత్రమే రాజు అన్నారు.

అగ్నేయ ఆసియాలో మరో 'అట్లాంటిక్ కూటమి'

నిర్మాణానికి బ్రిటన్, అమెరికా ఒడంబడిక

ఇండోచైనాలో సమిష్టిచర్యకు డల్లెస్‌పిలుపు

లండన్, ఏప్రిల్ 13

ఆగ్నేయ ఆసియా, పశ్చిమ పసిఫిక్కు రంగాలలో "శాంతిభద్రల రక్షణకై ఐ. రా. స. ప్రణాళికకు లోబడి" ఐక్య రక్షణకూటమిని నిర్మించేందుకుగల అవకాశాలను గురించి, అందుకు ప్రధానంగా సంబంధించిన ఇతర దేశాలతో కలసి పరిశీలించేందు"కు బ్రిటన్, అమెరికాలకు నేడు అంగీకారం కుదిరింది. ఆగ్నేయ ఆసియాలో నిర్మింపబోతున్న ఈ కూటమి, యూరప్‌లోని అట్లాంటిక్ కూటమిని పోలి ఉంటుందని ఈడెన్ స్పష్టం చేశాడు.

ఈ బడులుటికను తెలియజేస్తూ బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు నేడొక సంయుక్త ప్రకటన చేశాయి. లండన్, వాషింగ్టన్ నగరాలలో ఈ ప్రకటనను ఒకేసారి విడుదలచేశారు.

ఆగ్నేయ ఆసియా పరిస్థితులను గురించి, ముఖ్యంగా ఇండోచైనా సమస్యను గురించి బ్రిటను విదేశాంగ మంత్రి ఈడెన్, అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్‌లు లండనులో గత రెండు దినాలుగా జరిపిన సంప్రదింపులు ఈ ఒడంబడిక. ఈ రక్షణ కూటమి నిర్మాణాన్ని డల్లెస్ ఆకస్మికంగా ప్రతిపాదించినప్పుడు బ్రిటన్, ప్రారంభంలో కొంత మొద్దుబారి వుండడానికి డల్లెస్ వచ్చాడు.

"ఇండోచైనాలో కమ్యూనిస్టుల విస్తరణను అరికట్టడం ఆగ్నేయ ఆసియా, పశ్చిమ పసిఫిక్కు రంగాలలోనూ శాంతి భద్రతలకు ప్రధానంగా అవసరమని బ్రిటన్, అమెరికాలు గుర్తించాయి"ని నేటి ప్రకటనలో స్పష్టంగా తెలిపారు.

ప్రకటన వివరాలు

ఈవేళ బ్రిటిష్ కామన్సు సభలో ఈడెన్ ఈ ప్రకటనను చదివి వినిపించాడు. అందులో ఇలా ఉంది:

"ఆగ్నేయ ఆసియా, పశ్చిమ పసిఫిక్కు రంగంలో శాంతి భద్రతలను కాపాడేందుకు, ఐ. రా. స. ప్రణాళికకు లోబడి ఒక సమిష్టి రక్షణ కూటమిని నిర్మించేందుకు గల అవకాశాలను, అందుకు ప్రధానంగా సంబంధించిన ఇతర దేశాలతో కలిసి పరిశీలించేందుకు మేము నిర్ణయించాము.

"ఈ సమావేశం నిర్మించ బోయే ఈ కూటమిలో ఇండోచైనాలోని కమ్యూనిస్టు శక్తులు తమ కార్యకలాపాలను, ఫ్రెంచి యూనియన్ సేనలపై సహాయోద్యమం జరుపుతున్నారు. ఇందుకు బ్రిటన్, అమెరికాలు చాలా విచారిస్తున్నాయి.

"అన్ని పక్షాల ప్రభుత్వం న్యాయ సమ్మతమూ, స్నేహపాత్రమునూ, బ్రిటన్ అమెరికాలు దానినే గుర్తిస్తున్నాయి. అటువంటి ప్రభుత్వాన్ని కూలదోయడానికి కమ్యూనిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయి. వైగా లావోస్, కాంబోడియాలను కూడా పట్టుడిస్తున్నాయి.

"ఈ చర్యలు అందుకు ప్రత్యక్షంగా గురిఅయిన వారికి మాత్రమే కాకుండా, ఆగ్నేయఆసియా, పశ్చిమ పసిఫిక్కు రంగమంతటిలోనూ శాంతి భద్రతలకు చాల ప్రమాదకరమని మేము గుర్తిస్తున్నాము. బ్రిటన్, అమెరికాలకూ, ఇంకా అనేక మిత్రరాజ్యాలకూ ఆ రంగంలో చాల ముఖ్యమైన ప్రయోజనాలున్నాయి."

బదరింపు

ఈనెల 26వ తేదీని కొరియా, ఇండోచైనా సమస్యలపై జెనీవాలో ప్రారంభం కానున్న సమావేశం ఇండోచైనాలో శాంతి స్థాపనకు అవకాశం కలిగించగలదని ఆశిస్తున్నామంటూ, ఇంకా ఇలా అన్నారు:

"ఆగ్నేయ ఆసియా, పశ్చిమపసిఫిక్కు రంగాలలో రక్షణ కార్యకలాపాలు సమైక్యం కావలసన్న విషయం ఇండోచైనాలో గౌరవప్రదమైన శాంతి స్థాపనకు దోహదం అగునేలదని విశ్వసిస్తున్నాము."

ఈడెన్, డల్లెస్‌లు అణుశక్తి పరిజ్ఞానాలను గురించిమాత్రం సంప్రదించారని ఈ ప్రకటన తెలిపింది. అణుశక్తి నిధిని గురించి లోగడ బ్రిటన్ చేసిన ప్రతిపాదనను నిర్మాణాత్మకం అమెరికా ప్రభుత్వం పంపిన జాబుకు సోవియట్ నుండి ఇంకా జవాబు రాలేదన్నది.

ఆగ్నేయ ఆసియాలో తాము

(పేజీ 4 చూడండి)

శాంతి సంఘాలతో కాంగ్రెసు వారికి సంబంధం కూడదుట

అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆదేశం

అహ్మదాబాదు, ఏప్రిల్ 13

శాంతి సంఘాలతో ఏ విధమైన సంబంధం పెట్టుకోవలదని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కాంగ్రెస్‌వాదులకు తిరిగి హెచ్చరిక చేసింది.

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులకు కాంగ్రెస్ కార్యదర్శి ఒక సర్క్యులర్ పంపుతూ, శాంతి ఉద్యమంలో కాంగ్రెస్‌వాదు చేరేవిషయం వర్కింగ్ కమిటీముందు ప్రస్తావించబడిందని, ఈ శాంతిసంఘాలు కాంగ్రెస్ విధానాలతో సంబంధంలేని ఇతర లక్ష్యాలకోసం ఉపయోగించబడుతున్నందున కాంగ్రెసువారు ఇంతకుముందు వర్కింగ్ కమిటీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ సంఘాలతో సంబంధం పెట్టుకోరాదని వర్కింగ్ కమిటీ తెలిపిందని పేర్కొన్నాడు.

"అంతర్జాతీయ శాంతికి కృషిచేయవలసి కాంగ్రెస్ విధానం. అందుచేత ఈ సందర్భంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ సమర్థిస్తున్నది" అని సర్క్యులర్‌లో వివరించబడింది.

కొన్ని శాంతి సంస్థలు శాంతికోసం పని చేస్తున్నామని చెబుతూ రాజకీయ కార్యాలకోసం వినియోగించబడుతున్నవని, అందుచేత కాంగ్రెసు వాదులు ఉద్యమంలో చేరకూడదనీ, విదేశాలలో జరిగే శాంతిసభలకు కూడా హాజరుకారాదని సర్క్యులర్‌లో ఆదేశించబడింది.

"ప్రదేశీయధనంతో ఏర్పాటు చేయబడే అంతర్జాతీయశాంతిసభలకు ప్రముఖ భారతీయులను ముఖ్యంగా కాంగ్రెస్ వారిని ఆహ్వానించడం పరిపాటి అయిపోయింది. ఇది అనేక సందర్భాలలో సందేహానికి కలిగిస్తున్నది. ఇలాంటి శాంతి సభలకు కాంగ్రెస్ వాదులు హాజరవలంటే ముందట అఖిలభారత కాంగ్రెసుకమిటీ అనుమతి పొందాలి."

రష్లైస్‌చర్యకుడీగాల్ ప్రతినిధి అసమ్మతి

బోర్డియో, ఏప్రిల్ 12

జెనీవాసభ జరగక ముందుగానే పశ్చిమ రాజ్యాలు ఆసియా విషయమై సంయుక్త ప్రకటన చేయడంగాని, ఏదైనా చర్యకు పూనుకోవడం గాని పనికిరాదని డీగాల్ పార్టీప్రతినిధిగాస్టన్ పాల్యాస్కీ నేడొక ప్రకటన చేశాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు;

"జెనీవాసభ జరగకుండా పూర్తిగా నిరోధించే ఇలాంటి చర్యలను మనం సహించలేము."

జమ్మూ కాశ్మీర్ రాజ్యాంగ సవరణ

జమ్మూ, ఏప్రిల్ 13

జమ్మూ కాశ్మీర్ స్వాతంత్ర్యంకొరకు ప్రజాపాలనలోనికి వచ్చిన సైనికుల సంక్షేమనిధి జమ్మూలో నిర్మించబడిన భవనానికి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు.

ఆస్ట్రేలియా కమ్యూనిస్టు పార్టీపై దాడికి ప్రభుత్వపు పన్నాగం

కాన్‌బెర్రా, ఏప్రిల్ 13

ఆస్ట్రేలియాలోని సోవియట్ రాయబార కార్యాలయంలోని మాజీ కార్యదర్శి వ్లాడిమిర్ పెట్రోవ్ తన పదవినీ, సోవియట్ పౌరసత్వాన్నీ విసర్జించి, ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని రాజకీయ రక్షణను అభ్యర్థించాడన్, ప్రభుత్వం అతనికి ఆ రక్షణను ఇచ్చిందని, ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ నేడు పార్లమెంటులో ఒక ప్రకటన చేశాడు.

సోవియట్ రాయబార కార్యాలయానికి చెందిన అనేక రహస్య పత్రాలను పెట్రోవ్ నిదలో పట్టుకు వచ్చినట్లు కూడా అతను తెలిపాడు. "ఆస్ట్రేలియాలో సోవియట్ సాగిస్తున్న గూఢచార కార్యకలాపాలనుగురించి, ఈదేశంలోని సోవియట్ ఏజంటులను గురించి, కాలపనిచేసే సమాచారం బయట పడుతుంది"ని అతడన్నాడు.

ఈ విషయాలను గురించి పరిశీలించేందుకు ఒక "రాయల్ కమిషన్"ను నియమించేందుకు ప్రభుత్వం నిశ్చయించినదట. దానిని పరిశీలించేందుకు ఇవ్వడానికీ, ఎటువంటివారిచేత ఇవ్వవలె సాక్ష్యం ఇప్పించాలి అన్నదానిని ఇవ్వడానికీ నిశ్చయించిరట.

ఈ సమయాన సాక్ష్యం ఇవ్వడాని ఆస్ట్రేలియాలో కమ్యూనిస్టుపార్టీమీదకూడా దాడి ప్రారంభించేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించుకొంది. "కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలకు దూరంగా వుంటుందని మాత్రమే నా" అన్నారు.

1954 ఏప్రిల్ 15 గురువారం
జయ సంవత్సర
చైత్ర - శుక్ల
ద్వాదశి పూర్తి
పుబ్బ ఉ. 7-35

విశాలాంధ్ర

15-4-54 గురువారం

అమెరికా - బ్రిటన్ కుట్ర

ఇండో - చైనా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి చైనా ప్రజా రిపబ్లిక్‌తో సహా అగ్రరాజ్యాలయిదూ జెనివాలో మొట్ట మొదటిసారి సమిష్టి సంప్రతింపులు ప్రారంభించవలసిన రోజు- ఏప్రిల్ 26- దగ్గరపడే కొద్దీ శాంతికాముక ప్రజలు ఆనందోత్సాహాలు ప్రకటిస్తున్నారు. కాని మరో వైపు అమెరికా ఆ సమావేశాన్ని భగ్నం చేయడానికి సకల ప్రయత్నాలూ చేస్తూంది. హైడ్రోజన్ బాంబు ప్రయోగాలతో జనీవా సమావేశాన్ని బెదిరించి, తన కనుకూలమైన నిర్ణయాలు చేసేటట్లు ఒత్తిడి చేస్తూంది. ఇండో-చైనా యుద్ధంలో ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకొని ఫ్రెంచి సేనలకు ఆయుధాలు, యుద్ధ విమానాలు ధారాళంగా పంపుతోంది. నిజం చెప్పవలసి వస్తే, ఇండో-చైనా యుద్ధంలో అమెరికా జోక్యమే లేనట్లయితే ఏనాడో ఆ దేశాన్ని ప్రజాసేనలు విముక్తి చేసియుండేవి.

ఒకవైపు ఇండో - చైనా యుద్ధంలో స్వయంగా జోక్యం కల్పించుకొంటున్న అమెరికా, చైనాను దురాక్రమణ దేశంగా ప్రకటిస్తోంది. ఆగ్నేయాసియా దేశాలను "కమ్యూనిజం బారినుంచి రక్షించ"డానికి "ఐక్య సంఘటన"ను నిర్మించదలచుకొంది. ఇందుకు తొమ్మిది రాజ్యాలకు ఆహ్వానాలుకూడా పంపింది.

అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌తో స్వయంగా రెండురోజులు చర్చించిన ఫలితంగా, ఉభయ ప్రభుత్వాలూ అట్టి కమ్యూనిస్టు వ్యతిరేక కూటమి నిర్మాణాని కంగీకరిస్తూ ఒక సంయుక్త ప్రకటన చేశాయి. అందులో, ఇండో-చైనాలో కమ్యూనిస్టుల కార్యకలాపాల మూలంగా ఆగ్నేయాసియా - పశ్చిమ పసిఫిక్ ప్రాంతమంతటికీ ప్రమాదమేర్పడిందనీ, దాన్ని నివారించడానికి ఈ కూటమి ఏర్పడబోతూందనీ తెలియజేశారు. ఈ విధమైన వ్యూహ ఇండో - చైనాలో "గౌరవ ప్రదమైన శాంతికి" దారి తీయగలదట!

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడన్ పార్లమెంటులో ప్రసంగిస్తూ, యిది అభ్యంతరకరమైనదని వివరించాడు.

డల్లెస్ లండన్‌నుంచి పారిస్ వెళ్ళి, "కమ్యూనిస్టు దురాక్రమణ"ను ప్రతిఘటించవలసిందని ఆగ్నేయాసియా దేశాలను, యితర దేశాలను హెచ్చరించాడు.

యథాప్రకారం అట్లాంటిక్ కూటమి నిర్మాణం ప్రపంచ శాంతికి ఎంత ప్రమాదకరంగా పరిణమించిందో మనకు తెలుసు. ఇప్పుడు ఆగ్నేయాసియా దేశాలనుకూడా తొడిచేసి, అలాంటి యుద్ధ కూటమినే నిర్మిస్తే భారత దేశంవంటి దేశాలకు యుద్ధ ప్రమాదం మరింత ఎక్కువవుతుందనడంలో సందేహం లేదు.

ఇప్పటికే పాక్-అమెరికా సైనిక సంధి, పాకిస్తాన్ - టర్కీ- ఇరాక్ బడికల న్నవి ఆసియా దేశాల స్వేచ్ఛకు ప్రమాదమేర్పడింది. ఆగ్నేయాసియా - పసిఫిక్ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి. ఇండోనేషియా, ఆస్ట్రేలియాలవంటి కొన్ని దేశాలతో యుద్ధకూటమి నిర్మింపబడినట్లయితే, శాంతి యుతంగా జీవించగోరే భారత దేశం వంటి దేశాలు చక్రబంధంలో యిరుక్కున్నట్లవుతుంది. ఆంగ్లో - అమెరికన్ కూటమిలో భారత దేశాన్ని ఇరికించడానికి వత్తిడి హెచ్చుతుంది.

కమ్యూనిజాన్ని ఆహ్వానించడమూ లేక వ్యతిరేకించడమూ అనేది ఆయా దేశాల ఆంతరంగిక సమస్య. ఇందులో జోక్యం కలిగించుకొనే హక్కు ఇతర దేశాలకు లేదు. అమెరికా గాని, బ్రిటన్ గాని ఆసియా వ్యవహారాల్లో వేలు పెట్టడానికి వీల్లేదు.

"శాంతి రక్షణ" పేరుతో యుద్ధ కూటములను నిర్మించే అమెరికా - బ్రిటన్‌లపై శాంతికాముక ప్రజలు ఆసియా ప్రజలంతా భగ్నంచేసి తీరుతారు. హైడ్రోజన్ బాంబులతోను, కమ్యూనిస్టు వ్యతిరేక కూటములతోను ఆసియాప్రజల్ని రొంగదీసుకొనే ప్రయత్నం విఫలంకావడమే సదు. జాతీయ స్వాతంత్ర్యం కొరకు వీరోచితంగా పోరాడుతున్న ఇండో-చైనా ప్రజల్ని ఆసియా ప్రజలంతా బలపరుస్తున్నారు.

జెనీవాసమావేశాన్ని భగ్నం చేయడానికి డల్లెస్ - చర్చిల్‌లు చేసే యీ కుట్రను శాంతికోరే భారత ప్రజలంతా నిరసించుతారనడంలో సందేహం లేదు.

హైద్రాబాద్ జాగీర్దార్ల భరణాలు

నేడు హైదరాబాద్ రాష్ట్రంలో 1464 గురు జాగీర్దార్లున్నారు. వీరు దేశానికిగాని ప్రజలకుగాని చేసిన సేవ ఏమీ లేదు. వైతుకూ - ప్రభుత్వానికీ మధ్య పన్ను వసూలుచేసే దళారులుగా వీరుండేవారు. వైతుల్ని అమానుషమైన చిత్రహింసలకు గురిచేసి వేలాది యకరాల భూమిని వీరు సంతశేరీలుగా చేసుకున్నారు. ఆ భూములు కొన్నవేమీ కాదు; అందుచేత ప్రాప్రయిటరీ హక్కు వీరికిలేదు. పెద్ద జాగీర్దార్లలో ఒకడైన సాలార్ జంగ్ తన ఆస్తి సంపాదనకు వందలాది వైతుల్ని సజీవ దహనం చేశాడంటే, వీరి స్క్వాడల్ దోపిడీ ఎంత పైశాచికంగా ఉండేదో అర్థమవుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేరుకు జాగీర్దారీ పద్ధతిని రద్దుచేస్తూ ఒక చట్టం చేయబడింది. కాని రు 18 కోట్ల ధనం "భరణాల" రూపంలో ఈ జాగీర్దార్లకు ముట్టచెబుతున్నారు. నాగరిక ప్రపంచంలో ఎట్టి స్థానమూ లేని ఈ స్క్వాడల్ వర్గాల పోషణకు రు. 18 కోట్ల ప్రజల ధనాన్ని యీ విధంగా దుర్వ్యయం చేయడం దుస్సహమని హైద్రాబాద్ ప్రజలు ఘోషిస్తున్నారు.

ఈ పద్ధతికి స్వస్తిచెప్పి చిన్న జాగీర్దార్లకు, హిస్సేదార్లు మొదలైన వారికి కొంతకాలం వరకు పునరావాసం కల్పించడానికి విరాళాలిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టాలని హైద్రాబాదు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు ఒక అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

దీని కనుకూలంగా 53 గురు, వ్యతిరేకంగా 53 గురు ఓటు చేశారు. స్పీకరు 'కాస్టింగ్ వోటు'తో మంత్రివర్గం ప్రతికి బయటపడింది.

నిజం చెప్పవలసి వస్తే కాంగ్రెసు మంత్రివర్గానికిది కీటమి. ప్రతిపక్ష సభ్యులేకాక, కాంగ్రెసు సభ్యుల్లో కూడా కొందరు తీర్మానాని కనుకూలంగా వోటు చేశారు. చర్చలో ప్రతిపక్షసభ్యులతో బాటు కాంగ్రెసు వారు జాగీర్దార్లకు "భరణా"లిచ్చే పద్ధతిని తీవ్రంగా నిరసించారు.

జాగీర్దార్ల దోపిడిని అరికట్టడానికి బదులు నోస్లిరూపాయలు వారికి ముట్ట జెప్పడం అన్యాయమని ఘటన సభ్యుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, పి. గోపాలరావు, రాజిరెడ్డి మొదలైనవారు ఖండించారు.

పన్నువసూలుచేసే అధికారం జాగీర్దార్ల కిప్పుడు లేనప్పుడు "భరణా" లివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. ఎల్. స్ట్రాస్ వాదించారు. సమాజానికి నిష్ప్రయోజనంగా ఉన్న యీ వర్గానికి ప్రతిఫలం యివ్వనక్కర్లేదని మరొక కాంగ్రెసుసభ్యుడు శ్రీ వి. బి. రాజు చెప్పారు. శ్రీ గోవిందరావు మోరే, ఆర్. డి. పాటిల్, భగవన్‌రావు గంజ్వే, కాళిచనపల్లి వెంకట్రామారావు మొదలైన కాంగ్రెసు సభ్యులు తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

ఈవిధంగా, పాలకవర్గ పార్టీలోనే కొందరు యీ ప్రజా స్వామ్య ప్రతిపాదనను బలపరచడం అభినందించదగ్గ విషయం.

ఒకవైపు అభివృద్ధి ప్రణాళికలకు, యితర ప్రజోపయోగ కార్యాలకు ధనంలేదని వాదిస్తున్న బూర్గుల ప్రభుత్వం రు. 18 కోట్ల ప్రజల ధనాన్ని ప్రజా కంటకులైన యీ జాగీర్దార్లను పోషించడానికి ఖర్చు పెట్టడం క్షమించరాని విషయం. తమ ప్రజా వ్యతిరేక విధానాన్ని సమర్థించుకోడానికి హైద్రాబాద్ మంత్రులు రాజ్యాంగ చట్టాన్ని అడ్డుపెట్టుకొంటున్నారు. దీనికి కాంగ్రెసు సభ్యుడు శ్రీ గోవిందరావు మోరే చక్కని సమాధానమిచ్చారు. "రాజ్యాంగచట్టాన్ని తయారు చేసుకున్నది మనం. అది మన మార్గంలో అడ్డు రాకూడదు. ప్రతి ఫలాన్ని తగ్గించే విషయమైతే అవసరమైతే రాజ్యాంగ చట్టాన్ని సవరించుకొందాం." అని శ్రీ మోరే స్పష్టం చేశారు.

కాని బూర్గుల ప్రభుత్వం యిట్టి మార్గమవలంబించడానికి సిద్ధంగాలేదు. "జాగీర్దార్లలో అధిక సంఖ్యాకుల ఆర్థిక పరిస్థితి బాగులే"దనే సాకుతో రెవెన్యూ మంత్రి జాగీర్దారీ విధానాన్ని బలపరుస్తూ ఉపన్యసించాడు. పెద్ద జాగీర్దార్లకిచ్చే "భరణాల" నైనా రద్దుచేయడాని కంగీకరించ లేదు.

మానవ చరిత్రలో మాసిపోయిన ఒకవర్గానికి ప్రాణప్రతిష్ఠ చేయు సమకట్టిన కాంగ్రెసు మంత్రివర్గం యీ వేళ స్పీకరు 'కాస్టింగ్ వోటు'తో ఓటమిని తప్పించుకున్నా, తాను ప్రజలకు ప్రతినిధ్యం వహిస్తున్నానని చెప్పుకోగల అర్హత దానికిలేదని రుజువయింది.

ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే జిల్లా నుండి కార్యక్రమాలు కనుగొన్నాయి.

* * *

వెనుకటి బాకుల సంఘం సోదరవారంనాడు కొట్టాయం చేరుకుని కొంచెం మందివద్ద సాక్ష్యం సేకరించింది.

కెన్యాలో బ్రిటిష్‌వారి మృత్యుప్రళయం

కనీ వినీ ఎరుగని విధ్వంస దాడులు, మూర్ఖ ఉమ్మడిగా నిర్బంధాలు

వైశాలీ, ఏప్రిల్ 12

కెన్యాలో బ్రిటిష్ ప్రభుత్వాధికారులు గత కొద్ది రోజులలో నిర్మించిన ప్రత్యేక కాన్సెంట్రేషన్ శిబిరాలలోకి, ఈ 24 గంటల్లోనే ఏడువందలకు పైగా కెన్యాగ్రామస్తులు గుమిగూడారు. వారందరూ 'మౌమౌ' ఉద్యమవాదుల 'సానుభూతి' పరులేనట.

"చేతగతుగా, మూర్ఖ ఉమ్మడిగా బ్రిటిష్ సేనలకు లొంగిపోవలసిందే"నని బ్రిటిష్ ప్రభుత్వం "మౌమౌ" లకు గత మంగళవారాలలో ఒకరోజున చేసిందనీ, అది నిష్ప్రయోజన మయిందనీ, అందువల్ల 'మౌమౌ'లను పూర్తిగా నిర్మూలించేందుకుఅన్ని బలాలతోనూ, మునుపెన్నడూ లేకంత తీవ్రస్థాయిలో దాడి ప్రారంభిస్తున్నామనీ, కెన్యాలోని బ్రిటిష్ సర్వసేనాని ఎర్ జార్జ్ ఎర్ స్టైక్ నిన్న నోక ప్రకటన చేశాడు.

నిన్న బ్రిటిష్ బాంబర్ విమానాలు కెన్యా - కెకుయూ రిజర్వు అడవుల ప్రాంతాల పల్లెపట్టులపై విపరీతంగా బాంబుల వర్షం కురిపించాయి.

అదే సమయంలో వేలకొలది బ్రిటిష్ సైనికులు ఆ అటవీ ప్రాంతాలపై ముట్టడి ప్రారంభించారు.

బ్రిటిష్‌వారి అమానుష పన్నాగం

ఈ తరహాలోని అంతర్జాతీయాన్ని నిన్న వెలువడిన ఒక ప్రభుత్వ ప్రకటనే బయటపెట్టింది.

"తమ సంచరిని ఒక చోటికి చేర్చి, హటాత్తుగా మియకుకుపడి హతమార్చడానికి బ్రిటిష్‌వారు పన్నిన వలతప్పి, తమ్ము లొంగుబాటు విషయమై ప్రభుత్వం సాగించిన సన్నాహాలంతా మరేమీ కాదని మౌమౌలలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నట్లు రూఢిగా తెలుస్తూంది," అని నిన్ననే ఒక ప్రభుత్వ ప్రకటన జరిగింది.

ఈ లొంగుబాటు ఎక్కడ జరగాలనుకున్నారో, ఆ అటవీ ప్రాంతాలపైనే బ్రిటిష్ వారిస్వారు దాడిసాగిస్తున్నారు.

ఆ ప్రాంతాలపై నేడు కూడా బ్రిటిష్ బాంబర్ విమానాలు ఆరువేల బాంబులను కురిపించాయి.

రేపటినుండి ఫిరంగి దళాలను కూడా రంగంలోకి తెస్తామని బ్రిటిష్ వారు తెలిపారు.

హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను పరానాలని జపాను కోరదట

టోకియో, ఏప్రిల్ 11

పసిఫిక్కులో హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను అమెరికా పూర్తిగా మానుకోవాలని జపాను ప్రభుత్వం అమెరికాను కోరదలచుకోలేదని జపాను విదేశాంగమంత్రి కాట్సునో ఓకాజాకి ఒక ప్రకటన చేశాడు.

అలాకోరడం, హైడ్రోజన్ బాంబు పరిశోధనలను ఒక్క సోవియట్ గుత్తపెత్తనం చేయబడడమే అవుతుందని వాదించాడు.

అయితే, అమెరికా ఆ ప్రయోగాలను మార్షల్ దీవుల పరిసర సముద్ర భాగానికి మాత్రమే పరిమితం చేయాలనీ, ఆ ప్రయోగాల సంఖ్యనూ, ఎంతకాలాన్నీకూడా తగ్గించాలనీ మాత్రమే జపాను ప్రభుత్వం అమెరికాను అభ్యర్థించ దలచిందట.

అలాఅయితే, జపాను జాలరులకు నిరపాయంగా చేపలు పట్టుకోవలనీ, ఒప్పుకోగా, అకస్మాత్తుగా జపాను ప్రజలకు ఆహారం లభించే ప్రాంతం అదేనని అతడన్నాడు.

అణు ఆయుధాల సంపూర్ణ నిషేధానికి విజ్ఞప్తి

ప్రపంచ అహింసావాదుల తీర్మానం

టోకియో, ఏప్రిల్ 12

తొలిసారిగా ఆదివారం నాడు జరుగబడిన హిరోషిమా నగరంలో సమకూడుతూన్న "ప్రపంచ అహింసా వాదుల సమావేశం", "అన్నిరకాల అణు ఆయుధాల నిషేధ"న్ని కోరుతూ ఒక తీర్మానం చేసింది.

ఈ నిషేధాన్ని కోరుతూ, ఇప్పటికే తియారైన ఆయుధాలను ధ్వంసం చేయాలని కూడా కోరింది.

బ్రిటిషురాణికి సింహళపార్లమెంటు స్వాగతం

ప్రతిపక్షాల బహిష్కరణ

కొలంబో, ఏప్రిల్ 12

బ్రిటిష్ మహారాణి ఎలిజబెత్ సింహళ శాసనసభ మూడవ సమావేశానికి ప్రారంభోత్సవం చేసింది.

ఈ సందర్భంలో 2 వేల మంది ప్రముఖులు ఆహ్వానించబడ్డారు. ఎలిజబెత్ రాణి ఉపన్యాసం విడుదానికిబయట 50 వేల మంది ప్రజలు గుమిగూడారు. శాంతి స్వేచ్ఛా, ప్రజాతంత్రాలను కాపాడటానికి కామన్వెల్తు మంచి సాధనమని తన ఉపన్యాసంలో ఎలిజబెత్ రాణి తెలియజేసింది.

శాసనసభా భవనానికి రాణిని, ఆమె భర్తను సింహళప్రధాని కోటెలాలా, సింహళ ఉభయ శాసనసభల నాయకులూ ఆహ్వానించారు. రాణిగారి రాక గౌరవార్థం 21 ఫిరంగులు మ్రోగాయి. సెనేటు, శాసనసభల నాయకులిద్దరూ రాణిగారుపన్యసించడంకు అభివందనాలు తెలియజేశారు.

ప్రతిపక్ష నాయకులు ఈ ఉత్సవాలకు హాజరుకాలేదు. ఈ ఉత్సవాన్ని బహిష్కరించినంతమాత్రాన తమపార్టీకి రాణియంటే వ్యక్తిగతంగా ద్వేషం లేదని లంక స్వాతంత్ర్య పార్టీ నాయకుడు తెలియజేశాడు. ఈయనే ప్రతిపక్ష నాయకుడు కూడా.

దేశం అసలే ఆకలి సంక్షోభంతో క్రుంగిపోతుంటే రాణిగారికోసం ఇంత ఆర్భాటమూ, ఖర్చూ అనవసరమని ఇతడన్నాడు. రాణిగారిని ఇటువైపు రావద్దని విజ్ఞప్తి చేస్తూ తమ సభ్యులు లక్షరూపాయలు సంతకాలు చేయించామని తెలియజేశాడు.

కమ్యూనిస్టుపార్టీ నాయకుని ప్రకటన

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పీటర్ కుసీమాన్ ఈ విషయమై ఇలా ప్రకటించాడు.

"మాకు రాణిపై వ్యక్తిగతంగా ఎట్టి ద్వేషమూ లేదు. కాని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఆమె చిహ్నం. బ్రిటిష్ సామ్రాజ్యం వలసదేశ ప్రజలను ఆలనాడానికి పూనుకొన్నది. ఇంగ్లండు రాణి సింహళానికికూడా రాణిగా వుండటం మన ప్రజల జాతీయ స్వాతంత్ర్య హక్కులకు అవమానకరం. సింహళ స్వతంత్ర రిపబ్లిక్ కావాలని మావాంఛ."

ఇండో-చైనా యుద్ధాగ్నిలోకి సమిధలు

ఫ్రెంచికి బొమ్మ ప్రభుత్వ పథకం

పారిస్, ఏప్రిల్ 12

వియత్నాం మంత్రివర్గం (ఫ్రెంచి అధీన ప్రభుత్వం) 20-25 ఏండ్ల మధ్య వయస్కులు వందరినీ మే 15 లోగా ఇండో - చైనా యుద్ధంలోకి రిక్రూట్ చేయడానికి నేడు పూర్తిరూపు చేసింది. 18-45 ఏండ్ల మధ్యవయస్కులెవ్వరూ దేశం విడిచిపెట్టరాదనికూడా మరొక ఉత్తరువు చేసింది.

ఈ పథకం ప్రకారం 140 కేలమంది సైన్యంలో అదనంగా చేర్చి, మొత్తం 5 లక్షల మందికి తమ సైన్యాలను విస్తరించాలని ఎంచుకుంటుంది.

ఇండో-చైనా యుద్ధ వార్తలపై సెన్సార్‌షిప్

తొలగించాలని విలేఖరుల విజ్ఞప్తి

హనోయి, ఏప్రిల్ 12

వియత్నామ్ సేనలచే ముట్టుముట్టడింపబడివున్న డీన్‌బీన్‌ఫూ గురించి వార్తల్లో నిషేధాలను సడలించాలని కోరుతూ 21 మంది విదేశ వార్తాపత్రికా విలేఖరులు ఫ్రెంచి ముఖ్య సేనాని నవారేను కోరారు. వీరొక జ్ఞాపికలో ఫ్రెంచి అధికారులు ప్రకటించే వార్తలు నిజమైనవే అయినా చాలా క్లుప్తంగా ఉంటున్నవనీ, ఈ క్లిష్ట పరిస్థితిలో ఇవిచాలవని అన్నారు. తమ అధికారులను విలేఖరులకు వార్తలందించనందుకా నవారే నిషేధించాడనీ, కొన్ని సైనిక కార్యాలయాలకు విలేఖరులను వెళ్లనీయడం లేదనీ వారన్నారు.

ఫ్రెంచి వారికి అనుకూలంగానే వార్తలను పంపడానికి నవారే వ్యతిరేకించ తున్నాడని కూడా వీరు అన్నారు. సైనిక రక్షణకు భంగం కల్గని వార్తలన్నిటినీ స్వేచ్ఛగా పంపాలని వీరు కోరారు.

విద్యుత్‌మీన్ సేనలచే ఫ్రెంచి సరఫరాల విధ్వంసం

హనోయ్, ఏప్రిల్ 12

కైఫాంగ్‌కు 20 కిలోమీటర్ల లోపలి ఒక ఎక్స్‌ప్రెస్ బండిని విద్యుత్‌మీన్ సేనలు పేడకొట్టాయి. దీనిపై వీరు గనులకు పెట్రోల్ చేరవేస్తున్నట్లు తెలుస్తుంది.

సైగాన్‌కు 30 మైళ్ళ దూరంలో ఫ్రెంచి వెహికిలు బండిను మాటువేసి విద్యుత్‌మీన్ సేనలు కూల్చివేశాయి.

ఫ్రెంచి ఇండియా సెనేటర్ పారిస్ పయనం

బొంబాయి, ఏప్రిల్ 12

ఫ్రెంచి ఇండియా సెనేటర్ శ్రీ పర్కీ-సుస్వామి ఏళ్ళి, ఫ్రెంచి ఇండియా సముద్రాంతర ప్రతినిధి యస్. జాన్సన్ నేడు విమానంలో పారిస్ వెళ్ళారు. ఫ్రెంచి స్థావరాలలో నేటి పరిస్థితిని ఫ్రెంచి ప్రభుత్వానికి వివరించ జేస్తామని, వారు చెప్పారు. విలీనీకరణ సమస్యపై "సరియైన పరిష్కారమార్గం" సాధించగలమని ఆశాభావం వెలిబుచ్చారు.

ఇండియా-కాశ్మీర్‌ల మధ్య ఎగుమతి దిగుమతులపై సుంకాల రద్దు

జమ్ము, ఏప్రిల్ 12

ఇండియా-కాశ్మీర్‌ల మధ్య జరిగే ఎగుమతి దిగుమతులపై సుంకాలు ఏప్రిల్ 13 వ తేదీ నుండి పూర్తిగా రద్దుచేయబడతాయని నేడు కాశ్మీర్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

హైద్రాబాద్‌లో పోలీసుల అమానుష కృత్యాలు

ప్రభుత్వం ఆపుచేయాలని డిమాండు

పౌర రక్షణ కమిటీ కార్యదర్శి ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 12

ఈనాటికీ హైద్రాబాద్‌లో పోలీసులు నిర్బంధితులపై కొనసాగిస్తున్న అమానుష హింసా కృత్యాలను ఖండిస్తూ ప్రభుత్వం కలుగజేసుకొని యీ చిత్రహింసలు జరుగకుండా చూడాలని కోరుతూ హైదరాబాద్ పౌరరక్షణ కమిటీ కార్యదర్శి శ్రీ మనోహర్ రాజ్ శాబ్దనా ఒక పత్రికా ప్రకటన చేసారు.

ఆ ప్రకటనలో యీలా వివరించారు.

"ఎల్లారెడ్డిలోనే యువకుల్ని జైలులో చూశాను, ఇదివరకు ఈ యువకుడు ఎంతో బలంగా వుండేవాడు; ఎంతో ఆరోగ్యంగా వుండేవాడు; కాని ఇప్పుడు అతన్ని చూచేసరికి నాకంతో ఆశ్చర్యం కలిగింది. ఎల్లారెడ్డి చిక్కిపోయి అతి నీరసంగా కనిపించాడు. ఇదే విధంగా పూడూరు మల్లయ్య కృంగి కృశించి పోయాడు. జైలులో ఈ విధంగా యువకులకు నానా బాధలు కలుగచేయడం గర్హనీయం.

ప్రభుత్వం నిరసనలో మల్లయ్య, యల్లారెడ్డి, అంజయ్య అనే ముగ్గురు యువకులను యాచారం దేశముఖు హత్యాపరంక్రింద నిర్బంధించింది. వారి కోర్టులో విచారణజరిగి వీరిపయి ఎట్టి నేరం లేదని విడుదల చేశారు. హైద్రాబాద్ జైలునుంచి 54 ఫిబ్రవరి 22 వ తేదీన వీరు ముగ్గురూ విడుదల కావింపబడ్డారు. జైలునుంచి వచ్చీరాగానే అక్కడే మళ్లీ వీరిని పోలీసులు అరెస్టుచేశారు. నాటినుంచీ వీరి జాడ ప్రభుత్వం తెలియనియలేదు.

తరువాత కొంతకాలానికి వీరు కర్నూలు జైలులో నిర్బంధింపబడివున్నారని తెలిసి మల్లయ్య భార్య, అత్తగారూ అతనిని చూడటానికై అధికారుల అనుమతిని కోరారు. కాని అధికారులు అనుమతిని నిరాకరించారు.

ఇపుడు వీరి ఆరోగ్యం క్షణక్షణం క్షీణిస్తోంది. వీరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది. బంధువులు వీరి ప్రాణాలకు అపాయం కలుగుతుందని భయపడుతున్నారు. యాచారం దేశముఖు కుమారుడు "ఈ యువకులు విడుదలైనట్లయితే మళ్లీ ఏదో ఒక నేరం క్రింద జైలుకు పంపిస్తానని" ప్రగల్భాలు చెబుతూ వారి బంధువులను బెదిరిస్తున్నాడు. తదనుగుణంగానే అతను సి. ఐ. డీల వెంట ఎప్పుడూ తిరుగుతున్నాడు.

54 ఫిబ్రవరి 22 వ ఈ యువకులు ముగ్గురూ నిరపరాధులని హైద్రాబాదు సెంట్రల్ జైల్లో వీరి విడుదలకు ఉద్యోగ్య చేసినపుడు వెంటనే పోలీసులు ఈ యువకులను తిరిగి అరెస్టుచేసి హైద్రాబాద్ పోలీసు స్టేషనులో లాకప్ చేశారు. నాలుగు రోజులు వీరిని పోలీసులు లాఠీలతో చావమోదారు. చేతుల మీద యుమసులమీద మోకాళ్ళ చిప్పలమీద తీవ్రమైన గాయాలు తగిలాయి. ఒకరికి నెత్తిమగిలింది. ఎల్లారెడ్డి మోకాళ్ల క్రింద ఒక రోకలి వుంచి దానిపై అరుగురు మనుషులు కూర్చొని గట్టిగా నొక్కారు. స్పృహతప్పి పడిపోయే వరకూ కొట్టారు. మళ్ళీ ఎల్లారెడ్డికి మెలకువరాగానే తిరిగి లాఠీలతో హింసించారు. ఇంగువల్ల అతని శరీరం లోని నరాలు బలహీనమై అరనికి మళ్లాడేందుకు కూడా శక్తి లేకపోయింది.

హైద్రాబాద్ ప్రజారక్షణ కమిటీ కార్యదర్శిగా నేను ఈ పోలీసుల దమననీతిని ఘోరాతిఘోర్యలను తీవ్రంగా నిరసిస్తున్నాను. ప్రభుత్వం వెనువెంటనే పోలీసుల ఈ చర్యలను నివారణ చేసేందుకు పూనుకోవాలి. మానవ హక్కులను మన్నించి, పౌరరక్షణ సూత్రాలను దృష్టిలో వుంచుకుని పోలీసుల హింసా చర్యలను ప్రభుత్వం తక్షణం నిలుపుదల చేయించాలి.

పోలీసుల అమానుష చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనచేసి పౌర రక్షణను పూనుకోవలసిందని ప్రజలకు నా విజ్ఞప్తి. ప్రజాస్వామ్యానికి ఇటువంటి అమానుష చర్యలు విఘాతం కలిగిస్తున్నాయనీ, ఇప్పటికైనా ఇవి నిరోధింపబడకపోతే, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భద్రత వుండదని ప్రజలు ప్రజాస్వామిక రక్షణకోసం సంఘటితంగా ఆందోళన కావించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

కమ్యూనిస్టు పార్టీ రు. 5 లక్షల నిధి సేకరణ

పశ్చిమ గోదావరి జిల్లాలో శ్రీ నాగిరెడ్డిగారి పర్యటన ప్రారంభం

ఏలూరు తాలూకాలో రు 8,000 ల వసూళ్లు

[విశాలాంధ్ర విలేఖరి]

ఏలూరు, ఏప్రిల్ 12

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణకై రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులూ, శాసనసభలో ప్రతిపక్ష నాయకులూ అయిన శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు నిన్నటినుంచి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు.

శ్రీ నాగిరెడ్డిగారి కార్యక్రమం తగినంత వ్యవధితో నిర్ణయించబడక పోయినప్పటికి, ఏలూరు తాలూకాలోని పార్టీ ముఖ్యులు శ్రీ గుండపనేని రాఘవకృష్ణ, అక్కినేని సుబ్బారావు, రామశాస్త్రి, కాశీగాళ్ల పెద పాడు కేంద్రం, శాసనసభ్యులు శ్రీ కూనేరావు గారు దెందులూరు కేంద్రం, శ్రీ అన్నే వెంకటేశ్వరావు, గారపాటి గాళ్లు ఏలూరు, పెదపాడు, దెందులూరు కేంద్రాలలోని కొన్ని గ్రామాలు విరామం లేకుండా తిరిగారు. గతంలో చేసిన వాగ్దానాలు వసూలు చేశారు. కొత్త చందాలు వేయించారు.

ఏలూరు తాలూకా కమిటీ తీసుకొన్న కోటాను అధిగమించి, ఇప్పటి వరకు మొత్తం రు. 14,వి5-8-0 లు వాగ్దానాల రూపంలోను,రు7,500-8-0 నగదు రూపంలోను విరాళం వచ్చింది. తాలూకా కమిటీ తీసుకొన్న కోటా రు. 18 వేలు. తాలూకా కార్యకర్తలు, ముఖ్యులు ఇంకా రు 4 వేల వరకు నిధి సేకరించగలమనే విశ్వాసం వెలిబుచ్చారు.

అనేక ఆర్థిక యిబ్బందులలో వున్న దాతలు తమ వాగ్దానాలు చెల్లించుటకు తగినంత వ్యవధిలేక పోయినందుకుచాలా నొచ్చుకున్నారు.

గ్రామ గ్రామాన జెండాలు, తోరణాలు వేసికలను అలంకరించి, పూర్ణకుంభములు, జయని నాదములతో పార్టీ నాయకులకు స్వాగతంయిచ్చి నిధులను సమర్పించారు.

నిన్న ఉదయం 9 గంటలకు తాళ్ళ మూడి గ్రామంతో పార్టీనిధి సేకరణ ప్రారంభమైంది. ఈ గ్రామంనుండి రు. 116 లు వచ్చాలు, 60 రూపాయలు వసూలు వచ్చింది.

పార్టీ నిధిని స్వీకరిస్తూ శ్రీ నాగిరెడ్డి గారు, కృష్ణా,గుంటూరుజిల్లాల ఆదరణను గుర్తుచేశారు.పశ్చిమగోదావరిజిల్లాకూడా పార్టీనిధి వుద్యమం జయప్రదం చేస్తుందనే ఆశాభావం వెలిబుచ్చారు. ఆంధ్రలో ప్రధాన రాజకీయ పక్షంగా వున్న కమ్యూనిస్టుపార్టీకి బాధ్యతలు పెరిగాయనీ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఎదుర్కొని, ప్రజా వుద్యమాలు నిర్మించడానికి, ఆంధ్ర ఐక్యతను కాపాడటానికి, విశాలాంధ్రను సాధించడానికి, 'విశాలాంధ్ర' దినపత్రిక నిర్వహణకు, పార్టీ కార్యకలాపాలకు ప్రజలు యిస్తున్న ఈ విరాళాలు వినియోగించబడగలవన్నారు. విరాళాలు యిచ్చి తోడ్పడటమే గాక, రైతు కూలీలు తమ తమ వర్గసంఘాలలోచేరి తమ కోర్కెలు సాధించుకోడానికి ముందుకు రావాలని ఉద్బోధించారు.

అపూర్వ త్యాగాలు

ఏలూరు తాలూకా వ్యవసాయకూలీ వుద్యమానికి జన్మస్థాన మయిన పాలగూడెం హరిజన ప్రజానీకం లోగడ వరి కోతలుకోసి పార్టీ నిధి యిచ్చారు. వీరే మరల రు 116-0-0 లు నిధిని సమర్పించారు. బీదరైతులుకూడా రు 150-0-0 లకు పైగా అప్పటి కప్పుడు వసూలు చేశారు.

నేటిరాత్రి కార్యక్రమం అగ్రహారంలో ఏర్పాటు చేయబడింది. ఇది హరిజన బీదరైతుల గ్రామం. ఈ రైతులంతా శక్తికి మించిన త్యాగాలతో రూ 800 లు వాగ్దానం చేసి, సభలో రూ 658 లు నిధి యిచ్చారు. వివిధ గ్రామాలనుండి సుమారు 8 వేల మంది స్త్రీ, పురుషులు సభకు హాజరయ్యారు.

నిన్న రాత్రి పెదపాడులో జరిగిన బహిరంగ సభకు 4 వేలమంది హాజరయ్యారు.

జాతీయ సాంప్రదాయాలు గల ఉదాత్తవంశానికి చెందిన పెద్దరైతులు కూడా శ్రీ నాగిరెడ్డిగారు వెళ్ళిన గ్రామాలలో విరాళాలు యిచ్చి తోడ్పడ్డారు.

తాలూకాలోని వివిధ గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ నిధి వాగ్దానాలు, వసూళ్ళ వివరాలు. కొక్కిరపాడు

కార్మికులపై పనిభారాన్ని పెంచే 'లేబర్ పూల్' పద్ధతికి నిరసన

సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘాధ్వర్యాన 2 వేల మంది సభ

కొత్తగూడెం, ఏప్రిల్ 12

కార్మికులపై పని భారాన్ని పెంచుటకుగాను యజమానులు "లేబర్ పూల్" అనే విధానాన్ని ప్రవేశ పెట్టారనీ ఈ విధానాన్ని కార్మికులందరు తీవ్రంగా ప్రతిఘటించుతారని ఇక్కడ జరిగిన రెండువేలమంది స్థానిక సభలో కార్మిక నాయకులు హెచ్చరించారు.

సింగరేణి బొగ్గుగని కార్మికుల సంఘ ఆధ్వర్యాన నిన్న ఇచట ఈ సభ జరిగింది. సభకు శ్రీ సర్వా సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభంలో మృత్యుమీహారు బొగ్గుగని కార్మిక నాయకుణ్ణి ఊరి తీయడం పట్ల నిరసన తెలుపుతూను, కార్మిక నాయకుడు శ్రీ ఆర్. యస్. రూయికర్ మృతికి, కొత్తగూడెం ఇల్లెందు కార్మికుల అకాల మరణానికి సభవారు తమ సంతాపం తెలుపుతును తీర్మానాలు చేశారు.

శ్రీ సర్వా సత్యనారాయణగారు తమ ప్రసంగంలో, మేనేజ్‌మెంటు ప్రమాదాలను తగ్గించుటకు ఎట్టి కృషి చేయుటలేదనివివరించారు హైడ్రోజన్ బాంబువల్ల కలిగే ప్రమాదాలను వివరించి ఈబాంబుల నిషేధం గురించి నెహ్రూ చేసిన ప్రకటనకు హర్షం వెలిబుచ్చారు. రేవన్న విషయంలో జరిగే అవకతవకలనుబయటపెట్టారు. "సింగరేణి కబుర్లు" అనే పేరిట యజమానులు నడిపే పత్రిక ఎట్టి దుష్ప్రచారం చేస్తున్నదో వివరించి ఈ పత్రికను కార్మికులు బహిష్కరించాలని హెచ్చరించారు.

"లేబర్ పూల్" పద్ధతి

కార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ కొమరయ్యగారు ప్రసంగించుతూ 'పనిలేనివారు' అనే పేరుతో వివిధ డిపార్టుమెంటులనుండి కార్మికులను ఒకచోట చేర్చే లేబర్ పూల్ పద్ధతి నిజానికి కార్మికులపై అదనపు బరువులను పెంచే పద్ధతిమాత్రమేనని అన్నారు. అందుచేత "లేబర్ పూల్" పద్ధతిని అందరు ఎదుర్కోవాలని అందుకు అవసరమైతే సమ్మెకు కూడా దిగవలసి ఉంటుందని అందుకు కంపెనీదే బాధ్యతయనీ హెచ్చరించారు. వాచ్ అండ్ వార్డు వారివల్ల కలిగే యిబ్బందుల్ని వివరించారు. సమ్మె జీతాల కోసం పోరాడాలని హెచ్చరించారు.

తర్వాత వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ సలాంగారు హాస్పిటల్‌లో జరిగే అవకతవకలను, అక్కడ "పెద్దమనుషులు"ను గూర్చి వివరించి పరిస్థితులు యిట్లాగే కొనసాగితే చాలా తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ వెంకట్రావుగారు మాట్లాడుతూ సమ్మె జీతాలను ఎగకొట్టామని కంపెనీ సంతోషించవచ్చునని వాటిని రాబట్టుకొనే విషయం కార్మికులకు తెలుసును" అన్నారు. పెద్ద ఉద్యోగాల్లో ఆంధ్రులకు జరిగే అన్యాయాన్ని ఎదుర్కోవాలన్నారు. కార్మిక ఐక్యతావశ్యకతను గూర్చి నొక్కి చెప్పారు. ట్రిబ్యూనల్‌కు పంపే యితర డిమాండ్లపైన లేబర్ పూల్‌పైన, సమ్మె జీతాలపైన ఇల్లెందులో డిస్మిస్ చేయబడిన కార్మికులగురించి హైడ్రోజన్ బాంబు నిషేధంపైనా తీర్మానాలను సభవారు ఏకగ్రీవంగా అంగీకరించారు.

తర్వాత కొత్తగూడెం కార్మికదళం వారిచేత "కష్టజీవి" బుర్రకథ శ్రావ్యంగా చెప్పబడింది.

లావేరులో అగ్నిప్రమాదం

లక్షరూపాయలకు పైగా నష్టం

లావేరు, ఏప్రిల్ 10

శ్రీపురుషోత్తపట్టణం తాలూకా లావేరు గ్రామం నిన్నటిదినం అగ్నిప్రమాదానికి గురైంది. 1750 యిండ్లు, వారి పు 2,670 రూపాయిల విలువగల తిండి గింజలు 10560 రూపాయల కరెన్సీ నోట్లు కాలిపోయాయి. మొత్తం ఒక లక్షరూపాయలకు పైన ఆస్తినష్టం జరిగింది.

గ్రామస్థులు యీ ఘటనవల్ల చెట్లనీడను కాపురం చేస్తున్నారు. ఈవిషయమై జిల్లా కలెక్టరు సహాయాన్ని అర్థిస్తూ మహజర్లు పెట్టారు. ఆర్తులకు గ్రామచేనేత సహకార సంఘం వారు బియ్యం మొదలగు సహాయాలు చేస్తున్నారు. (వి. వి.)

బళ్ళారి

బళ్ళారిలో 13 వ తేదీన 500 బేళ్ళ పత్తి అగ్నిప్రమాదంలోనష్టమైంది. నష్టం సుమారు 2 లక్షలుంటుందని అంటున్నారు.

అనకాపల్లి కూరగాయల పన్నులు సమ్మె

ఆసీలు పెంచిన మున్సిపాలిటీ చర్యకు అసమ్మతిగా

అనకాపల్లి, ఏప్రిల్ 11

విశాఖపట్నం అనకాపల్లి మున్సిపాలిటికి "ఆసీలు" రేటు పెంచినందుకు నిరసనగా నిన్నను పట్టణ కూరగాయల వర్తకులు సమ్మెచేసి అసమ్మతి ప్రదర్శన జరిపారు.

అనకాపల్లి మునిసిపాలిటీవారు చిల్లర కూరగాయల పన్నులను యింతకు పూర్వం వసూలు చేసే రెండణాల ఆసీలు 31 – 6 పంపు బస్టాండులో మూడుణాలు పెంచి, అధికారాయి వసూలు చేస్తున్నారు. అందుకు నిరసనగా నిన్నను దుకాణములన్నీ మూయబడినవి. సుమారు రెండు వందల మంది స్త్రీ పురుషులుగల కూరల వర్తకులు ఊరేగింపుగా బయలుదేరి మున్సిపలు కమీషనరు, ఛైర్మన్, లైసెన్సర్లు వర్తకుల వెళ్ళి మెమొరాండములు సమర్పించి తమ కష్టనిష్ఠురములు తెలియచ్చుకొన్నారు.

సాయంత్రం 5 గంటలకు గాంధీ మార్కెటులో శ్రీ భీశెట్టి అప్పారావు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. అక్రమంగా అధికం చేయబడ్డ ఆసీల్లు, యింటిపన్నుల సమస్యలపై రాజా శ్రీ సాగి సీతారాంరాజుగారు ప్రసంగించారు. పలువురు వక్తలు ప్రసంగించిన పిదప, ఆళ్ళ యెడ తీసుకోవలసిన చర్యల గురించి తీర్మానములు చేయబడినవి.

చింతలపల్లి

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా చింతలపల్లి అధ్యక్షతన గ్రంథమండలి సర్వసభ్య సమావేశం, కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశాలలో, హైడ్రోజను బాంబు ప్రయోగం పట్ల నిరసన తెలియజేస్తూ తీర్మానింపబడింది.

హైడ్రోజను బాంబు వగైరా ఆయుధాలఉత్పత్తి,ప్రయోగం

నిషేధించాలని నెల్లూరు సభ తీర్మానం

[విశాలాంధ్ర విలేఖరి]

నెల్లూరు, ఏప్రియల్ 12

హైడ్రోజనుబాంబు, తదితరమారణాయుధాల ఉత్పత్తి, ప్రయోగాలను నిషేధించాలని కోరుతూ నిన్నటిదినం ఇచ్చట జరిగిన బహిరంగసభలో తీర్మానించ బడింది.

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ, యువజనసంఘం, మోటారు లేబరు యూనియన్, శాంతికమిటీలఆధ్వర్యాన నిన్న సాయంకాలం టవును హాలులో పెద్ద బహిరంగసభ జరిగింది. ఆ సభకు ముందు "హైడ్రోజన్ బాంబును నిషేధించాలి, అన్ని మారణాయుధాలను, క్రిమిబాంబులను నిషేధించాలి, వివిధ దేశాల మధ్యగల వివాదాలన్నింటిని శాంతిసంభాషణల ద్వారా పరిష్కరించుకోవాలి, ప్రపంచశాంతి వర్ధిల్లాలి, యుద్ధోన్మాదులు నశించాలి" అనునినాదాలతోనూ, ప్లేకార్డులతోనూ, వివిధ జండాలతోనూ కమ్యూనిస్టు కమిటీ కార్యాలయం నుండి బయలుదేరిన వూరేగింపు ట్రంకురోడ్డుమీదుగా నడిచి పురమందిరం చేరుకుంది.

టవుహాలులో జరిగిన ఈ సభకు శాసనసభ్యులు శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఈ సభలో జిల్లా యువజనసంఘఅధ్యక్షులు శ్రీ వి. అనంతరామయ్య (అడ్వొకేట్) గారు హైడ్రోజన్ బాంబు, ఇతర మారణాయుధాల వుత్పత్తి, ప్రయోగాలను నిషేధించాలని కోరుతూ, ఈవిషయంలో పండిట్ నెహ్రూ వెలువిచ్చిన సూచనను బలపర్చుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. హైడ్రోజన్ బాంబు మానవజాతికే యివిధంగా ప్రమాదం తెస్తుందో వివరించారు. తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ సి. ఎ. నరసింహం, పి. రామకోటయ్య, వి. ఆర్. కాలేజి ఫిజిక్సు లెక్చరరు శ్రీ వి. వి. కృష్ణమూర్తి ప్రసంగించి మాట్లాడారు.

శ్రీ వి. వి. కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ, ఆటం, హైడ్రోజన్ బాంబులలోని ముఖ్య లక్షణాలను వివరించారు. ఈ ఆయుధాల ప్రయోగంవల్ల నిప్పుల మంచు పడిపోవడము గాక యింకెన్నో లక్షలమంది పట్టుగోరికంటె కిన్నాళ్ళమైన సరిలో చాలా కాలం బాధపడవలసి వస్తుందని వివరించారు. ఈ బాంబులను 'డిఫెన్సు' అనుటనిరర్థకమేనని, ఇట్టి బాంబులను నిషేధించాలని కోరడంలో జాతి, మత, రాజకీయ విభేదాలు అడ్డురాకూడదని అన్నారు.

పిమ్మట అధ్యక్షులు చెప్పుతూ, ఈ ఆటంబాంబులు హైడ్రోజన్ బాంబులు ఆసియా ప్రజలమీద, పేద ప్రజలమీద వేస్తే ప్రయోగిస్తున్నారని అన్నారు. అమెరికా ఆటంబాంబులు తయారుచేసికూడ, ప్రపంచశాంతివుద్యమ ప్రభావంవల్ల దానిని వుపయోగించలేకపోయిందనీ, ఆవిధంగానే సామ్రాజ్యవాదులు హైడ్రోజను బాంబులను వేయజాలరనీ, అయితే ప్రజలు మాత్రం అతిమెలకువతో దీనికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన వుద్యమం నిర్మించవలసివుంటుందని ఉద్ఘాటించారు. తీర్మానం సభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

నెల్లూరు జిల్లా హోటల్ వర్కర్సు సంఘ సమావేశం

నెల్లూరు, ఏప్రిల్ 12

నెల్లూరుజిల్లా హోటలు వర్కర్ల యూనియన్ సభ్యత్వ సమావేశం నిన్నరాత్రి కావలిలోని ప్రజాసాంస్కృతిక సంఘ ఆఫీసు మేడపై సంఘాధ్యక్షులు శ్రీ జి. వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సుమారు 60 మంది వర్కర్లు హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానంపై యీ సమావేశానికి శ్రీ ఖండవల్లి కృష్ణారావు ఎం. ఎల్. ఎ. సి. వి. నరసింహం, పి. రామకోటయ్య గార్లు కూడ హాజరైనారు.

కార్మికోద్యమంలో చాల కాలం పనిచేసి యిటీవల సర్వీసు అనారోగ్యపు వారైపడిన శ్రీ ఆర్. యస్. రావుకర్ మరణానికి సంతాపసూచకంగా అందరు ఒక్క నిముషం నిలబడినారు.

[illegible] వర్కర్లు [illegible] పెంచాలనీ, అప్పుడే [illegible] కనీసపు వర్కర్ల సౌకర్యాలలో [illegible] సులభమవుతుందనీ అహ్వానితులు [illegible] సమావేశం వర్తాన్తంగా జరిగింది. (వి. వి.)

అనంతపురంజిల్లాలో శిస్తు బకాయి నిర్బంధవసూళ్లు

నిలుపుదల చేయాలని జిల్లా రైతు సంఘ కార్యవర్గ తీర్మానం

అనంతపురం, ఏప్రిల్ 11

కరువుకాటకాలు లోనై దుర్భరకష్టాలు పడుతున్న అనంతపురంజిల్లా రైతాంగంనుండి శిస్తు బకాయిలను నిర్బంధంగా వసూలు చేయడం ఆపుచేయాలని కోరుతూ ఇటీవల జరిగిన జిల్లా రైతుసంఘ కార్యవర్గసమావేశం తీర్మానించింది.

అనంతపురం జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారి అధ్యక్షతన యీనెల 7, 8 తేదీలలో జరిగింది. యీ నాడు జిల్లా రైతాంగాన్నెదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు ఆమోదించారు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ పిలుపునందుకొని, జిల్లాలోని వందలకొలది రైతులు, కూలీలు ఎన్ని కష్టాలవైనా సరకుచేయక తమ కనీసకోర్కెలను సాధించడానికి, కర్నూలు రైతు యాత్రలో పాల్గొని, తమ అపారమైన ఐక్య ఆందోళనా దృష్టితో విజయం సాధించిన, రైతులకు, కూలీలకు యీ కమిటీ అభివందనాలు తెలుపుతున్నది.

ఈ యాత్ర సందర్భములోనే అశేష ప్రజలు పాల్గొనకుండా, భయభ్రాంతులకు కలిగించడానికి, ఆంధ్ర మంత్రివర్గము తన సాయుధదళంద్వారా ఆ యాత్రికులమీద విని యోగించిన కఠినకాల నిర్బంధాన్ని యీ కమిటీ నిరసిస్తున్నది.

కంభం దగ్గర రైతు యాత్రికులమీద లాఠీచార్జీ జరపడం, యాత్ర అయిపోయిన తరవాతకూడ కంభం, దర్శి తాలూకా రైతుసంఘ నాయకులను, కార్యకర్తలను అరెస్టుచేసి తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తున్న ఆంధ్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యను యీ కమిటీ ఖండిస్తున్నది.

వెంటనే యింతవరకు అరెస్టయిన వారినందరినీ విడుదల చేయాలని మంత్రివర్గాన్ని యీ కమిటీ కోరుతున్నది.

శిస్తు బకాయిలు వాయిదా వేయాలి

భూవుల సబ్సిడీలు తీసుకొన్నవారు 30-6-54 తేదీలోగా పనులను పూర్తి చేయడం దుర్లభం కాబట్టి, 1948 సం. నుండి సబ్సిడీలు తీసుకొన్న వారందరికీ ఒక ఎడాదిసాటు వాయిదా పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

శివాయి జమలను పేదలకు పంచుతామని మంత్రులు చేసిన ప్రకటనలు, ఇందుకు ప్యాసైన బిల్లును, అమలులో పెట్టడానికి యింతవరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. పైపెచ్చు, శివాయి జమ సాగిన బీదలమీద విరివిగా వెనాల్టీలు విధించబడినాయి. ఈ విధంగా వెనాల్టీలను విధించే విధానాన్ని చూస్తే, బంజరుభూముల పంపకాన్ని కాలయాపన చేయడానికి పూనుకొన్నట్టుగా వుంది.

కాబట్టి శివాయి జమలు సాగిన వ్యవసాయకూలీలు, బీద, మధ్య తరగతి రైతాంగముమీద విధించిన వెనాల్టీలను వెంటనే రద్దు చేయాలి. అట్లాగే శిస్తు లనుకూడ 1363 ఫసలీకి వసూలు చేయరాదని ప్రభుత్వాన్ని కోరడమైనది.

అదనపు పన్నులు ఆపుచేయాలి

నిత్య కరువు కాటకాల ఫలితంగానూ వ్యాపార పంటలకు న్యాయమైన ధరలు లేక పడిపోతూ వుండడమువలననూ, భారమైన పన్నుల భారంవల్లనూ, రైతాంగాన్ని తీవ్ర అప్పుల బాధకుగురిచేసింది. కొనుగోలుశక్తి ధ్వంసంగా పడిపోతూవుంది. ఈ పరిస్థితిలో రైతులపై అదనంగా పన్నులు వేయడానికి ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టడాన్ని యీసమావేశం తీవ్రంగా నిరసిస్తూవుంది.

వ్యాపార పంటలైన చెనిక్కాయ, చెరకు, పొగాకు, మొదలగు వాటిపై వ్యాపార పన్నులను వేయాలనీ, నీటి తీరువాను పెంచాలనీ, అభివృద్ధి పన్ను వసూలు చేయాలనీ ఆలోచించడము రైతాంగాన్ని నాశనము చేయడానికే వుపకరిస్తుంది.

కనుక అదనంగా పన్నులు తలపెట్టడాన్ని ఆంధ్రప్రభుత్వం విరమించుకోవాలనీ యీసమావేశం కోరుతున్నది.

అమెరికా తమ యుద్ధోన్మాద చర్యలను బయటపడంగా కొనసాగించడానికి ఆసియాప్రజల మధ్యనే తగాదాలుపెట్టి ఆసియాదేశాల స్వాతంత్ర్యాన్ని హరించడానికి చేస్తున్న కుట్రలలో అమెరికా పాకిస్తాన్ పైనికి ఒడంబడిక ఒకభాగమని యీసమావేశం అభిప్రాయపడుతున్నది.

ఈ ఒడంబడిక ద్వారా పాకిస్తాన్ స్థావరాలు సంపాదించి ఆ ద్వారా ఇండియాను బెదరించి లొంగతీసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా నిరసిస్తున్నాము.

ప్రపంచాన్ని మారణహోమంలో ముంచడానికి అమెరికా చేస్తున్న కృషికి యీ ఒడంబడిక ఎంతో తోడ్పడుతుంది, కనుక శాంతికాముకులంతా ఐక్యమై మన దేశ స్వాతంత్ర్యానికీ, ఆసియా ప్రజల శాంతికై తీవ్రమైన ఆందోళన సాగించాలని యీ సమావేశము కోరుతున్నది.

తక్కావి అప్పుల వసూళ్ల ఆపుచేయాలి

ప్రభుత్వం కరువులో యిచ్చిన తక్కావి బకాయి అప్పులను నిర్బంధంగా వసూలు చేయబడవని మంత్రులు చేసిన ప్రకటన రైతాంగానికి ఏ మాత్రం వుపయోగపడదు. అప్పుడేపలుప్రాంతాలలో నిర్బంధంగా వసూలు చేయబడింది. యింకా చేస్తున్నారు. నిర్బంధంగా వసూలు చేయబడనవడం ఒక సాకు మాత్రమే.

అందుచేత డబ్బుపుట్టని యీ సమయంలో ప్రభుత్వం యిచ్చిన ఎలాంటి [illegible] యీ యేడు [illegible] వర్కర్లు [illegible] డుచు [illegible] వాలనీ, అప్పుడే [illegible] కనీసపు వర్కర్ల సౌకర్యాలలో [illegible] సులభమవుతుందని అహ్వానితులు [illegible] సమావేశం వర్తాన్తంగా జరిగింది. (వి. వి.)

హైదరాబాద్ కాంగ్రెసు అధ్యక్ష పదవీకాలం

హైదరాబాద్ ఏప్రిల్ 13

రెవెన్యూశాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ఈ సంవత్సరాంతం వరకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష స్థానంలో ఉండుటకు అనుమతించవలసిందని రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం వారు అఖిలభారత కాంగ్రెసు కమిటీ కోరారు. కిళ్ళాణీ కాంగ్రెసు నియమం ప్రకారం మంత్రులెవరూ కాంగ్రెసులో బాధ్యతాయుత స్థానాల్లో ఉండరాదు.

శ్రీ రంగారెడ్డిగారు ఇనపటి నెలలో అధ్యక్ష స్థానానికి ఎన్నుకోబడి విషయం పాఠకులకు విదితమే.

భాషాప్రాతిపదికన సమస్యపై కాంగ్రెసువాదులు ఇరువురితో కలవ కూడదని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ [illegible] అన్నారు.

ఇండియా ప్రభుత్వం కొత్తరుణపత్రాలజారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఇండియా ప్రభుత్వం నేడు కొత్తగా రుణపత్రాలను జారీచేసింది. ఈ రుణపత్రాలు [illegible] మూడు సంవత్సరాల కడకు చెల్లింపబడుతుంది. రుణాలు 1964 ఏప్రిల్ 19 వ తేదీ తిరిగి చెల్లింపబడతాయి.

రుణపత్రాలను విరివిగా కొని జాతీయాభ్యుదయానికి తోడ్పడవలసిందిగా ప్రధాని నెహ్రూ దేశప్రజలందరికి విజ్ఞప్తి చేశారు.

పాత పనివారిని తొలగించరాదు

కావలి బస్‌కార్మికుల ఆందోళన

కావలి, ఏప్రిల్ 10

కావలిలోని ఎస్. సి. బి. టి. కంపెనీ వారి నాల్గు బస్‌లు గత మూడు నెలలుగ అంతర్గత వివాదాల వలన నిలిచిపోయి ఇటీవల తిరిగి నడుపబడు తున్నవి. ఇంతవరకు లైసుమీదకు వచ్చిన రెండు బస్సులనైన పాత కార్మికులే పనిలోకి తీసుకోబడ్డారు. కాని ఎమ్. డి. యల్. 774 అనే బస్సుపై పాతవారిని తీసివేసి కొత్తవారిని నియమించాలని ఆ బస్సు యజమాని శ్రీ చంద్రశేఖరరెడ్డి గారు ప్రయత్నించుతున్నట్టు తెలుస్తోంది. చాలకాలంగా ఉన్న పనివారిపట్ల ఇది అన్యాయం గనుక పాత వారినే నియమించాలని మోటారు కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

వెలుగోడు

కర్నూలుజిల్లా వెలుగోడు ఉన్నత పాఠశాల ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 10వ తేదీన మంత్రి శ్రీసంజీవయ్య గారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఉన్నతపాఠశాలా భవనం కట్టించే నిమిత్తం గ్రామంలో వున్న ప్రభుత్వ భూమిని జిల్లాబోర్డుకు పట్టాకు ఇప్పిస్తామని, గ్రామంలో ఆసుపత్రి మంజూరు చేయించగలమని చెప్పారు. ఇదే సందర్భంలో శాసన సభ్యులు శ్రీచంద్రపుల్లారెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తూ, పాఠశాలకోసం విరాళాలివ్వవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ అసెంబ్లీ సమావేశం ముగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 13

హైదరాబాద్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం [illegible] ముగిసింది.

ఈ సమావేశంలో సాంకేతిక బడ్జెట్, ముఖ్యమైన 12 ప్రభుత్వ బిల్లులు ఆమోదింపబడ్డాయి.

స్త్రీల అస్తిహక్కుల వారం

నెల్లూరు పట్టణంలో కార్యక్రమం

నెల్లూరు, ఏప్రిల్ 12

అఖిలభారత మహిళాసంఘం ఆదేశానుసారం ఆంధ్రశాఖవారి యాజమాన్యాన నెల్లూరుజిల్లాశాఖ, యితర మహిళాసంస్థల వారు ఈ నెల 11 వ తేదీనుండి 19 వ తేదీవరకు స్త్రీల ఆస్తి హక్కులవారం జరుపుతున్నారు. స్త్రీలకు ఆర్థికహక్కులిస్తూ సత్వరం చట్టాలు చేయాలని పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఈ సందర్భంలో స్త్రీలసభలు జరుపబడుతున్నవి.

రాష్ట్ర మహిళాసభకు మద్రాసుస్త్రీల విరాళం

మద్రాసు, ఏప్రిల్ 10

మద్రాసు ఆంధ్ర మహిళా సంఘ ఆధ్వర్యాన శ్రీమతి సరళ, సీతమ్మ, కృష్ణవేణి, అన్నపూర్ణమ్మ, పాపాయిగార్లు దళముగా ఏర్పడి అంగలూరులో జరిగిన రెండవ ఆంధ్ర రాష్ట్ర మహిళా మహాసభకు రు. 162-8-0 లు, ఆంధ్ర మహిళలవద్ద నుండి చందాలు వసూలు చేశారు. మహాసభను గురించి ప్రచారము చేశారు.

పుయ్యూరు పంచదార మిల్లు కార్మికుల యిబ్బందులు

ఫ్యాక్టరీ యిన్‌స్పెక్టరు విచారణ

పుయ్యూరు, ఏప్రిల్ 12

ఉయ్యూరు పంచదార మిల్లు కార్మికుల యిబ్బందులు గురించి ఇటీవల కార్మికశాఖా మంత్రివర్యులు రామబారం వెళ్ళిన ఫలితంగా ఫ్యాక్టరీ ఇనస్పెక్టరుగారు ఉయ్యూరు వచ్చి దుస్తులు, చెప్పులు మొదలగునవి ఇస్తున్నదీలేనిదీ విచారించారు. అటువంటి సౌకర్యాలు మిల్లులో అమలు జరుగుట లేదని కార్మికులు తెలియజేశారని తెలుస్తోంది. (వి. వి.)

పార్టీ నిధి

(రెండవవేజీ తరువాయి)

రు. 830 లు వాగ్దానం; రు. 289 లు వసూళ్ళు; పెదపారు రు. 1,000 లు వాగ్దానం, రు. 650 లు వసూళ్ళు; రాజాపేట రు. 520 లు వాగ్దానం, రు. 440 వసూళ్ళు; నాయుడుగూడెం రు. 1,652 లు వాగ్దానం, రు. 1,000లు వసూళ్ళు; కాజీగూడెం రు80 లు వాగ్దానం, రు 50 లు వసూళ్ళు; సత్యవోలు రు 200 లు వాగ్దానం; పిఠాపురం రు 635లు వాగ్దానం,రు 85 లువసూళ్ళు; పాలకొల్లు రు 285-12-0 లు వాగ్దానం, రు 268-4-0 లు వసూళ్ళు; పోతునూరు రు 2,581 లు వాగ్దానం, రు 290 లు వసూళ్ళు; సోమవరప్పాడు రు 301 లు వాగ్దానం, పూర్తిగా వసూళ్ళు; గోపన్నపాలెం రు 250-8-0 లు వాగ్దానం, రు 141 లు వసూళ్ళు; గంగన్నగూడెం రు 519 లు వాగ్దానం, రు 159 లు వసూళ్ళు; దెందులూరు రు 1,900 లు వాగ్దానం, రు 1,184 లు వసూళ్ళు; శ్రీరామవరం రు 286 లు వాగ్దానం, రు 236 లు వసూళ్ళు; ఆగ్రహారం రు 800 లు వాగ్దానం, రు 638 లు వసూళ్ళు; పూళ్ళ రు 900 లు వాగ్దానం, రు 700 లు వసూళ్ళు.

వెంకటగిరి

వెంకటగిరి కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన ఈనెల 11 వ తేదీన జరిగిన బహిరంగసభలో, అమెరికా హైడ్రోజన్ బాంబు ప్రయోగించడాన్ని నిరసిస్తూ తీర్మానించబడింది. ఈ సభకు శ్రీ వి. రామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ బీరం రామనాథంగారు ఉపన్యసించారు.

సభలు సమావేశాలు

నూజివీడు తాలూకా యువజన మహాసభ లోగడ ప్రకటించబడినట్లు 18,19 తేదీలలో కాక, 26,27 తేదీలలో పోతురెడ్డి పల్లెలో జరుగుతుంది.

న్యూఇండియా కాఫీ అండ్ మిలటరీ భోజనహోటల్
మెయిన్ రోడ్, గుంటూరు.

రేడియో

ఏప్రిల్ 16 శుక్ర॥

విజయవాడ : (857.1 మీటర్లలో) ఉదయము :	మద్రాస్(బి) :(270.3) మీటర్లలో (ఉదయం)	హైదరాబాద్:(411.0 మీటర్లలో) ఉదయము
6-55 స్వాగతము;	6-55 స్వాగతము	6-55 సుప్రభాత్;
7-0 (తె. వా.);	7-0 (తె. వా.);	7-0 (తె. వా.);
8-0 (ఆం. వా);	12-0 కార్మికులకు;	7-45 గీత్;
1-0 మద్రాసు వలె;	1-0 గీతమాలిక;	8-0 (ఆం. వా.);
1-30 గీత్;	1-30 (ఆం. వా);	8-15 (హిం. వా);
1-40 (హిం. వా);	1-40 గానమంజరి;	12-30 మిలేజులేగానే;
1-50 (తె. వా.);	1-50 (తె. వా.);	12-50 (మ. వా.)
4-0 వీణ;	2-0 వయొలిన్;	1-50 (తె. వా);
6-20 గీతారాయ్, కె. ఎల్. సైగల్;	6-15 వయొలిన్,వరోడ్;	6-0 మ. కార్యక్రమము;
6-30 గ్రామసీమ;	6-30 గ్రామసీమ;	6-30 హేమంతకుమార్;
7-0 (తె. వా.);	7-0 (తె. వా.);	6-40 స్థానిక ప్రకటనలు;
7-15 గ్రామసీమ;	7-15 గ్రామసీమ;	6-45 గ్రామసీమ;
7-30 కాశ్మీర్ రూపకము;	8-0 సుద్రరాజులుబ్బరాజు	7-0 (తె. వా.);
8-0 సుద్రరాజులుబ్బరాజు	8-30 వయొలిన్;	7-15 గ్రామసీమ;
8-30 వయొలిన్;	9-0 (ఆం. వా);	7-45 (క. వా.);
9-0 (ఆం. వా);	9-15 వాద్యబృందము;	8-15 గీతావళి;
9-15 వాద్యబృందము;	9-30 సమాప్తి.	9-0 (ఆం. వా.);
9-30 సమాప్తి.		9-15 (ఉ. వా.);
		10-30 సమాప్తి.



విజయవాడ రేడియో కేంద్రం

అభివృద్ధిచేయాలని విజయవాడ పట్టణ కాంగ్రెసు తీర్మానం

విజయవాడ, ఏప్రిల్ 14

నిన్న ఇక్కడ శ్రీ మరుపిళ్ళ చిట్టి గారి అధ్యక్షతన విజయవాడ పట్టణ కాంగ్రెసు కమిటీ సమావేశమై ఆంధ్ర ప్రజలందరి హైద్దానికి, సాంస్కృతికి, కళాభివృద్ధికి వినియోగపడేటట్లు విజయవాడ రేడియో కేంద్రంలో 10 కిలోవాట్ల మీడియంవేవ్ ట్రాన్సమిటర్ ప్రసారక యంత్రాన్ని నెలకొల్పి అభివృద్ధి చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేసింది. ఇందుకు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ, ఆంధ్ర ప్రభుత్వం తగిన ప్రయత్నం చేయాలని కూడా ఆ తీర్మానంలో అభ్యర్థించారు.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 14

(మధ్యాహ్నం గం.1-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
మేలిమి : పాట్లా	95	6	0
మూసా	95	0	0
నవరసు	62	4	0
వెండి : 100 తులములు	174	0	0
1 తులము	1	12	0

ధాన్యం ధరలు

24 నెంబరు	24	8	0
వంకసన్నాలు	21	12	0
12 నెంబరు	21	0	0
అక్కుళ్ళు	20	10	0
కునుము	20	8	0
కోణామణి	20	8	0

బియ్యం ధరలు

24 నెంబరు	56	0	0
వంకసన్నాలు	51	8	0
12 నెంబరు	47	0	0
అక్కుళ్ళు	46	8	0
కునుము	45	8	0
కోణామణి	45	8	0

అపరాల ధరలు

మినుములు	46	12	0
కందులు 26 8 0	27	0	0
నల్లపెసలు (మాగాని)	35	8	0
పచ్చపెసలు 280 పౌ॥	35	4	0
పచ్చపెసలు (మెట్టవి)	38	8	0
శెనగలు దేశవాళీ	40	0	0
,, పంజాబు	38	0	0
ధనియాలు 90 పౌనులు	27	0	0
ఉలవలు	29/-	30	
ఆముదాలు	32	0	0
పంచదార (ఉయ్యూరు)	91	8	0
బెల్లం మణుగు 5-12-0	6	0	0
మిర్చి దేశవాళీ మణుగు	25	0	0
మిర్చి వైజాగు 18/-	19	0	0
బేరశనగపప్పు 177 పౌనులు	60	0	0
,, నూనె మణుగు	15	10	0
,, కేక్ 160 పౌనులు	16	6	0
,, మడ్డిపిండి 160 ,,	17	8	0
కొబ్బరికాయ॥ 1,000 (అమలా)	158	0	0
పాలకొల్టువి ,,	155	0	0
కొబ్బరినూనె డబ్బా	30	0	0
పసుపు పుట్టి	220	0	0
సంచులు 100	102	8	0
వెల్లుల్లి మణుగు 5/-	6	0	0
నీరుఉల్లిపాయలు మణుగు	1	8	0

మనవిదేశ వ్యాపారంలో పెరుగుతున్న అసమానత్వం

భారతదేశానికి చాలనష్టం తెస్తున్నదని ప్రజాసభలో శ్రీ వి. పి. నాయర్ విమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

మనదేశంలో విదేశ పెట్టుబడులు ఉండటం మూలంగా మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నదనీ, ఉత్పత్తి కూడా అధికమై దేశానికి ఎంతో మేలుచేకూరుతుందన్న కాంగ్రెసు మంత్రుల నాదనలలోని బూటకత్వాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. పి. నాయర్ ప్రజా సభలో నిన్న మాట్లాడుతూ బట్టబయలు చేశారు.

నిన్న అరోగ్యమంత్రిత్వ పద్దు ఆమోదింపబడిన తరువాత ప్రజాసభవారు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ పద్దుపై చర్చ ప్రారంభించారు.

ఈ పద్దుకు యీ యేడాది బడ్జెటులో 34 కోట్ల 42 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది.

చర్చ సందర్భంలో బొంబాయి పారిశ్రామికవేత్త శ్రీ వి. బి. గాంధీ (కాంగ్రెసు) మాట్లాడుతూ ఇండియాలో పెట్టబడే విదేశపెట్టుబడులపై కొత్తగా ఆంక్షలు విధించే ఉద్దేశ్యం తనకెంత మాత్రంలేదని ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

శ్రీ వి. పి. నాయర్ (కమ్యూనిస్టు-కేరళ) ప్రసంగిస్తూ మన కోర్కెపైనే విదేశపెట్టుబడులు మనదేశంలో వున్నాయనీ, అందువలన మనకే లాభకరంగా ఉన్నదని, మనఎగుమతులు దిగుమతులు సరిసమానంగానే ఉన్నాయనే మంత్రిగారి వాదనలోని బూటకత్వాన్ని ఖండిస్తూ ఇలా అన్నారు:

తన వాదనలే సరియైనవైతే యీ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పవలసి ఉంటుంది. 20 కోట్ల జనాభాగల బ్రిటన్, అమెరికాలతో నూటికి 40 వంతులు మన దిగుమతి వ్యాపారం, నూటికి 28 వంతులు ఎగుమతివ్యాపారం ఉంది. ఇక పోతే 80 కోట్ల జనాభా గల రష్యా, చైనా, జకోస్లోవికియా మొదలుగాగల దేశాలతో మన దిగుమతి వ్యాపారంనూటికి 0.6 వంతులు, ఎగుమతి వ్యాపారంనూటికి 0.74 వంతులుమాత్రమే ఉంది. దీనిని బట్టి మన వ్యాపారం ఏ పద్ధతిలో జరుగుతున్నదో స్పష్టంగా సభవారికి విదితం కావలదు.

ఆచరణలో ఆటంకాలు

సోవియట్ రష్యాతో యిటీవల భారత ప్రభుత్వం చేసుకొన్న వాణిజ్య ఒడంబడికపట్ల శ్రీ నాయర్ తనసంతోషాన్ని ప్రకటించుతూ అయితే ఆచరణలో అది ఎంతవరకు జరుగగలదనే సందేహాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంలో ఆయన బొంబాయి ఇంగ్లీషు దిన పత్రిక "ఫ్రీప్రెస్ జర్నల్"లో ప్రచురించబడిన ఒక వార్తను సభలో ఉదహరించుతూ ఇలా చెప్పారు:

న్యూస్‌ప్రింట్ కోసం రష్యాతో వ్యాపారం చేయదలచుకొన్న కొంతమంది వ్యాపారస్తులకు ఒక ఇంగ్లీషు బ్యాంకు సొమ్ముచెల్లించే విషయమై పేచీపెట్టింది. ఈ విధంగా ఇంగ్లీషు బ్యాంకులు రష్యాతో మన దేశానికి వాణిజ్యం జరుగకుండా ఆటంకపరుస్తున్నాయి. అంతేకాదు; ఈ ఒడంబడిక ఫలితంగా పెద్దగా రష్యాతో వ్యాపారం జరిగేందుకు అవకాశంలేదని ఒక వాణిజ్య ప్రతినిధి వెలిబుచ్చిన సందేహాన్ని గురించి రాజ్యసభలో శ్రీ సత్యేన్ ముజుమ్‌దార్ ప్రశ్నించగా మంత్రి కర్మార్కర్ దానిని గురించి హామీ ఇవ్వలేకపోయారు. ఇండియా-రష్యా వాణిజ్య ఒడంబడికకు ఆచరణలో ఆటంకాలున్నాయనేందుకు ఇదొక తార్కాణం.

బ్రిటన్, అమెరికాల దోపిడీ

ఇంతేకాదు; బ్రిటన్ తదితర పశ్చిమ రాజ్యాలతో ఇండియాకు గల ఒడంబడికను సభవారి అనుమతి లేకుండానే 1955 వరకూ పొడిగించడం గర్హనీయం. ఆ దేశాలు తమకు కావలసిన ముడి పదార్థాలకోసం ఎక్కువగా ఇండియా వైపునే ఆధారపడతాయి. ఈ దేశాల వారు తమకిష్టమైన ధరలకే మనవద్ద ముడి పదార్థాలను కొని, మళ్లీ తమకిష్టమైన అధికధరలకే తమవద్ద పారిశ్రామిక వస్తువులను మనవైపు త్రుప్పుతాయి. 80 కోట్ల జనాభాగల రష్యా, చైనా దేశాలతో మనకు పూర్తిగా వ్యాపార సంబంధాలు లేకపోవడంవలనే వ్యాపారరీత్యా బ్రిటన్ అమెరికాలు మనపై పెత్తనం చేసి, మనల్ని నష్టపరుస్తున్నాయి. మనకు ఏదేశంతో వ్యాపారం లాభకరమయితే ఆదేశంతోనే వ్యాపారం సాగించుకోడానికి సిద్ధపడినప్పుడే మన దేశంనుండి యేటేటా విదేశాలకు ప్రవాహంగా పోతున్న ధనాన్ని ఆపగలుగుతాం.

ఆ తరువాత శ్రీ వి. పి. నాయర్ కొబ్బరిపీచు, జీడిపప్పు, జేనేత, బీడి పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి చర్యలను తీసుకొంటున్నదో తెలియపరచవలసినదిగా కోరారు.

అంతకుముందు శ్రీ కె. కేలప్పన్ (ప్ర. సో. మద్రాసు) మాట్లాడుతూ కుటీర పరిశ్రమలను, తదితర చిన్నచిన్న పరిశ్రమలను ప్రభుత్వం ఏమాత్రం ప్రోత్సహించడం లేదని విమర్శించారు. నిరుద్యోగ నివారకు కూడా ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు.

పద్దుపై చర్చ ముగియకముందే సభ వాయిదా పడింది.

జిన్నాపై విశ్వాస రాహిత్య తీర్మానం

కరాచీ, ఏప్రిల్ 13

గురువారంనాడు జరిగే పాకిస్తాన్ రాజ్యాంగ నిర్ణయసభ ముస్లింలీగ్ పార్టీ సమావేశంలో, పాక్ విదేశాంగ మంత్రి జఫరుల్లాఖాన్ పైన, ఆంతరంగిక వ్యవహారశాఖ మంత్రి ముస్తాఫా అహమ్మద్ గుర్మానీపైనా విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకు వస్తారని తెలుస్తోంది.

బ్రిటిషు పరిపాలనా కాలంలో వీరిద్దరూ పాకిస్తాన్ ఉద్యమానికి వ్యతిరేకులనీ, జఫ్రుల్లా ఖాన్‌కు అహమ్మదీయ ఉద్యమంతో సంబంధం వుందనీ, విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించుతున్నవారు అంటున్నారు. ఈ మంత్రులే ఇంకా ఉద్యోగాలలోవుంటే వచ్చే సంవత్సరం ఎన్నికలలో లీగ్ గెల్వడం అసాధ్యమనీ, తూర్పుబెంగాల్‌లో పట్టుతే పట్టుతుందనీ పేర్కొన్నారు.

ఈ విషయాన్ని లీగ్ పార్టీ మీటింగులో మూడు వారాల క్రితం ప్రస్తావించారు. ఏప్రిల్ 13 నాటికి ప్రధాని మహమ్మదాలీ ఈ విషయాన్ని తేల్చివేయాలని కోరారు. ఇందుకు ప్రధాని గవర్నర్ జనరల్ వద్ద మానమూ రావలసి, తాము విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించబోతున్నామని తెలియజేశారు.

పెదపాడు పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు దుండగాలు

ఏలూరు, ఏప్రిల్ 14

ఏలూరులోనూ కాకా శ్రీ పద్మగ్రామ వైదులు పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు దుండగాలు దాష్టీకాలకు పాల్పడుతూ ఉన్నారని కమ్యూనిస్టు భూయిలు విడుదలయిన తరువాత కమ్యూనిస్టు ఏరియాలు పోలీసులు పెట్టిన పోలీసు పహరాలు తొలగించి వేయడం జరిగింది. ఇప్పుడు పోలీసులు పెట్టిన పహరాలు ఎత్తివ